
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 150 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం,డిసెంబర్,4,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 150 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday,December,4,2025 | PAGES : 8 RS : 4 /- |



నల్ల సముద్రంలో పెరుగుతున్న

## ఉద్రిక్తత

### ఉక్రెయిన్ కు పుతిన్ సీరియస్ వార్నింగ్

- నల్ల సముద్రంలో రష్యా ట్యాంకర్లపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు
- దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధ్యక్షుడు పుతిన్
- ఉక్రెయిన్‌కు సముద్ర మార్గాన్ని పూర్తిగా మూసివేస్తామని హెచ్చరిక

రష్యా : నల్ల సముద్రంలో రష్యాకు చెందిన ఆయిల్ ట్యాంకర్లపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు తీవ్రతరం చేయడంతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులకు ముగింపు పలకాలంటే ఉక్రెయిన్‌కు సముద్రంతో సంబంధాలు లేకుండా చేయడమే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు. టెలివిజన్‌లో దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన పుతిన్, ఈ పైరసీ దాడులను (సముద్రపు దాడులు) అరికట్టడానికి కఠిన చర్యలు తప్పవని ఉక్రెయిన్‌ను హెచ్చరించారు.



తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి

## ఆహ్వానం

- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్
- భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్
- దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్- బెంగళూరు- చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు.



పర్వతాల విషయంలో

## కేంద్రం కొత్త మార్పులు

### సోనియా గాంధీ తీవ్ర ఆగ్రహం

- 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్‌కు అనుకూలంగా కేంద్రం మార్పులు
- ఆరావళి భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా తీసుకుంటున్న చర్యలు డెత్ వారెంట్ అని హెచ్చరిక
- అక్రమ మైనింగ్ వల్ల ఇప్పటికే సహజ సంపద తరిగిపోతోందని ఆవేదన

ఢిల్లీ,: ఆరావళి పర్వత శ్రేణికి సంబంధించి కేంద్ర పర్యాటక శాఖ నూతన మార్పులు తీసుకువచ్చింది. వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ ఆరావళి పర్వతాల విషయంలో సవరణలు చేసింది.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్..

- ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..
- లక్ష ఉద్యోగాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: సీఎం



**హుస్నాబాద్,తెలంగాణ దిశ :**సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ATC ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో RTA యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్- కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఈ కరీంనగర్ గడ్డ మీద నుంచే ప్రారంభమైందన్నారు. అలాగే, యువతకు ఉద్యోగాలు రావాలని శ్రీకాంతా చారి బలిదానం చేశాడు అన్నారు.

### త్వరలోనే 40 వేల ఉద్యోగాలు..



## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

### - సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, డిసెంబర్3 : మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు.

'జర్నలిస్టుల సమస్యలు

## పరిష్కరించాలి


### టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ







**కార్వాన్,తెలంగాణ దిశ :**జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. ఈ మేరకు బుధవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ మహా ధర్నా కు పిలుపునిచ్చారు. మాసాబ్ ట్యాంక్ సమాచార భవన్ వద్ద వందలాది జర్నలిస్టులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.




డివైడర్‌ను ఢీకొట్టిన

## కారు..

### ముగ్గురు యువకులు దుర్మరణం

సత్తుపల్లి: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు దుర్మరణం పాలైన హృదయ విదారక ఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండల పరిధిలో ఇవాళ ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు.. ఐదుగురు యువకులు కలిసి కారులో వెళుతుండగా కిష్టారం అంబేద్కర్ నగర్ సమీపంలో అతివేగంతో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలోని మహబాద్ నగర్‌కు చెందిన ఎస్‌డీ షాజీత్ (21), సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి గ్రామానికి చెందిన సిద్దేసి జాయ్ (21), మర్సకట్ల శశివర్ధన్ (12) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.



-అప్పర్ హ్యాండ్ కోసం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు
-సెకండ్ కోసం కమలం కసరత్తు

తెలంగాణ సర్పంచ్ ఎన్నికలపై సీరియస్ గా ఫోకస్ పెట్టిన

## అన్ని పార్టీలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ సర్పంచ్ ఎన్నికలపై అన్ని పార్టీలు సీరియస్గా ఫోకస్ పెట్టాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలంటే గ్రామాల్లో బలంగా ఉండాలని.. సర్పంచ్ ఎన్నికల్లో అప్పర్ హ్యాండ్ కోసం అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే బీజేపీ కూడా తామేం తక్కువ కాదంటోంది. కాంగ్రెస్కు ఆల్టర్నేట్ తామేనని చెప్తున్న కమలనాథులు.. సర్పంచ్ ఎన్నికల్లో దాన్ని ప్రూవ్ చేయాలని భావిస్తున్నారట. బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించి.. 2028 ఎన్నికలే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారట, ఇప్పటినుంచే కార్యావరణ సిద్ధం చేసి వాటి అమలుకు నాయకులు సంసిద్ధంగా ఉండాలని డైరెక్షన్స్ ఇచ్చారట. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా దాటితేనే.. పార్టీని బూత్ లెవల్కు తీసుకెళ్లగలుగుతామని.. అందుకోసం సర్పంచ్ ఎన్నికలను సీరియస్గా గా తీసుకోవాలని సూచించారట.



హైదరాబాద్ పాతబస్తీలో

## కలకలం

### ఆటోలో మృతదేహాలు..

- ఘటనా స్థలంలో మూడు సిరంజీల లభ్యం
- డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగానే మరణించారని అనుమానాలు
- మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం తరలించి పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్ ,తెలంగాణ దిశ :** హైదరాబాద్ లోని పాతబస్తీలో కలకలం చోటుచేసుకుంది. బుధవారం ఉదయం చాంద్రాయణ గుట్టలోని ఫ్లైఓవర్ కింద నిలిపి ఉంచిన ఆటోలో ఇద్దరు యువకులు విగతజీవులుగా కనిపించడంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతులను జహంగీర్ (24), ఇర్ఫాన్ (25)లుగా గుర్తించారు.

# నిజాంపేట్ లో రూ. 15 లక్షల మున్సిపల్ ఆదాయానికి టోకరా..?

## - మంజీరా పైపులైన్ తవ్వకాలకు సిమెంట్ రోడ్డును తొలగిస్తున్న బిల్డర్..! - వంత పాడుతున్న వాటర్ వర్క్స్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఒక బిల్డర్ వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సుమారు రూ. 15 లక్షల నిధులకు టోకరా వేస్తున్నారు. ఏ బస్తీలో అయినా వాటర్ వర్క్స్ పైపులైన్లు వేయాలని ప్రతిపాదనలు వస్తే ముందుగా సంబంధిత వాటర్ వర్క్స్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ఉమ్మడిగా అక్కడ ఉన్న రోడ్డు కటింగ్ పొడవు, వెడల్పు మొత్తం ఎంత స్క్వేర్ మీటర్ కటింగ్ అవుతుందో ఎస్టిమేషన్ వేసి మున్సిపాలిటీకి సదరు బిల్డర్ డబ్బులు చెల్లించిన తర్వాతే అక్కడ ఉన్న రోడ్డును కటింగ్ చేసుకోవడానికి మున్సిపాలిటీ నుండి అనుమతి లభిస్తుంది. ఇదంతా సహజంగా జరిగే ప్రక్రియ. అయితే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ రేణుక ఎల్లమ్మ కాలనీలో ఇందుకు విరుద్ధంగా భవన నిర్మాణ బిల్డర్, స్థానిక వాటర్ వర్క్స్ అధికారులు కలిసి మున్సిపాలిటీకి ఎలాంటి డబ్బులు చెల్లించకుండానే ప్రభుత్వ డబ్బులతో నిర్మించిన రోడ్డును తవ్వుతూ తాగునీటి పైపులైన్లను వేస్తుండడం సర్వత్ర విమర్శలకు దారితీస్తుంది. రేణుక ఎల్లమ్మ కాలనీలో ఓ బిల్డర్ బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించి పూర్తి చేశాడు. ఇందు కోసం అతను భవనానికి తాగునీటి పైపులైన్ల కొరకు బస్తీ లోని సిసి రోడ్డును తవ్వడానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు. అయితే సహజంగా అతను పొడవు, వెడల్పు ఎంత కటింగ్ చేస్తున్నాడో ఆ డబ్బులు మున్సిపాలిటీ నిధులకు జమ చేయించాల్సిన అధికారులు ఆ బిల్డర్ పై ప్రేమను చూపిస్తూ ఒక్క రూపాయి చెల్లించకుండానే రోడ్డు కటింగ్ పనులను మొదలు పెట్టి పైపులైన్లు వేయించుకుంటూ పోవడం స్థానికంగా చర్చంశనీయమైంది. కాలనీ ప్రధాన కార్యదర్శి ఈ విషయంలో మున్సిపల్, జలమండలి అధికారులను ప్రశ్నిస్తే కటింగ్ చేసిన రోడ్డును మేమే వేయిస్తాం అంటూ దబాయించడం పట్ల రేణుక ఎల్లమ్మ కాలనీ వాసులు ఆశ్చర్యపోతున్నారు . అయితే పైకి కనిపిస్తున్న దృశ్యం ఇది కాగా లో లోపల మున్సిపల్, జలమండలి అధికారులు బిల్లర్ వద్ద ఆమ్యామ్యాలు పుచ్చుకొని ఒక రూపాయి కూడా మున్సిపల్ కు చెల్లించకుండానే పరోక్షంగా రోడ్డు కటింగ్ చేయించుకోవడానికి అనుమతి ఇవ్వడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఒక రాజకీయ పార్టీ నేత ఆదేశాలతోనే సదరు బిల్డర్ మున్సిపాలిటీ రావాల్సిన డబ్బులు చెల్లించకుండా ఈ రోడ్డు కటింగ్ కొనసాగిస్తున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి. రేణుక ఎల్లమ్మ కాలనీలో సుమారుగా 500 మీటర్ల రోడ్డును ఈ పైపులైన్ల కొరకు తవ్వ తున్నారు. రేణుక ఎల్లమ్మ కాలనీ తర్వాత సుమారు 200 మీటర్ల రోడ్డును కూడా పైప్ లైన్ కొరకు తొలచి వేస్తున్నారు. మొత్తం సుమారు 700 స్క్వేర్ మీటర్ల రోడ్డును ఆ బడా బాబు బిల్డర్ కోసం జలమండలి, మున్సిపల్ అధికారులు జీ హుజూర్ అంటూ సాగిలా పడుతూ ప్రభుత్వానికి రావాల్సిన డబ్బులను బిల్డర్ ఎగగొట్టడానికి సహకరిస్తున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కో స్క్వేర్ మీటర్ కు సుమారుగా రూ. 1850 రోడ్డు కటింగ్ కొరకు చెల్లించాల్సి ఉంది. అదనంగా జీఎస్టీ తో కలిపి సుమారు రూ. 15 లక్షల వరకు మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని బిల్డర్ మున్సిపల్, జలమండలి అధికారులతో కుమ్మక్కై మున్సిపాలిటీ నిధులకు మంగళం పాడు తున్నట్లు స్పష్టమవుతుంది. జలమండలి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు ఇకనైనా స్పందించి మున్సిపా లిటీకి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టిన బిల్డర్ పై తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అందుకు సహకరిస్తున్న జలమండలి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులపై సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై రేణుక ఎల్లమ్మ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నరోత్తం రెడ్డి మాట్లాడుతూ తాము మున్సిపల్ ఇంజనీరింగ్, జలమండలి అధికారులకు చాలాసార్లు ఫిర్యాదు చేసినా వారు బిల్డర్ కు అనుకూలంగా మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన డబ్బులు విషయాన్ని దాట వేస్తున్నారని విమర్శించారు.

# హెచ్ బి కాలనీలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

## - రూ. 40 లక్షల ఋణాల చెక్కు అందజేత
## - 500 వందల మంది వికలాంగులకు బ్లాంకెట్ పంపిణీ












**హెచ్ బి కాలనీ, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో మీర్ పేట్ హెచ్ బి కాలనీ గ్రౌండ్ లో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.అర్హులైన వికలాంగుల సంఘాలకు రూ. 40 లక్షల ఋణాలను చెక్కు రూపంలో కాప్రా ప్రాజెక్ట్ ఆఫీసర్ పద్మావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆటలు పోటీలలో గెలుపొందిన 26 మందికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది దివ్యాంగులకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. హెచ్ బి కాలనీ కార్పొరేటర్ పభుదాస్, డాక్టర్ ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి, గొల్లూరి అంజయ్యల చేతుల మీదుగా బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంగ వైకల్యం మనో స్థైర్యానికి అడ్డు కాదని అనంరు. ఎన్నో గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక స్థానమని అన్నారు. మనిషి అనుకోవాలి కాని ఏదైనా సాధించగలను అనే పట్టుదల మన సైర్యం ఆత్మవిశ్వాసం వికలాంగులకు ఉంటుందని అన్నారు. ఆ యొక్క ఆత్మ విశ్వాసం సాధారణ మనుషులమైన మనకు వారు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వికలాంగులకు ప్రత్యేక గుర్తింపును ఇచ్చిందన్నారు. గతంలో రూ. 500 ఉన్న వికలాంగుల పెన్షన్ రూ. 4016 చేసి వారి యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచి వారి కాళ్ళ పైన వారు నిలబడి జీవన విధానాన్ని మెరుగు పరుచుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల సంబంధించిన ఏ పథకమైన దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకంలో కూడా వికలాంగులు రెండు, మూడు, ఆపై అంతస్తులకు చేరుకోవడం చాలా ఇబ్బందికరమైన విషయంగా పరిగణించి మొదటి అంతస్తులో వారికి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల పంపిణీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వికాసం రిసోర్స్ పర్సన్స్, రిసోర్స్ పర్సన్స్, నాయకులు శేఖర్ గౌడ్, దండెం నరేందర్, కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు ఎండి. బాబు జానీ, గౌరవ అధ్యక్షులు అంకాలప్ప, సలహాదారులు జి. రవీందర్, విఆర్ పి రాంబాబు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, నరసింహ, కమిటీ సభ్యులు మల్లారెడ్డి, సుజాత, నాగరాణి, మనీషా, కాప్రా పట్టణ వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగారంలో నేడు విద్యుత్ అంతరాయం కలిగే ప్రాంతాలు ఇవే




**నాగారం, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :చెట్ల పొమ్మల తొలగింపు తో పాటు ఏబి స్విచ్ ల రెక్టిఫికేషన్ 11 కెవి ఫీడర్ మెయింటెనెన్స్ పనుల కారణంగా నాగారం 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ ఫీడర్ పరిధిలోని కాలనీలలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయటం జరుగుతుందని నాగారం అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కారణంగా బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్మెంట్స్, కెఎస్ఆర్ టౌన్షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్ రోడ్, రామ కృష్ణ నగర్, సంతోష్ నగర్, ఐ కామ్ కంపెనీ, లక్ష్మీ నగర్, వీకర్ సెక్షన్ కాలనీ–ఈడెన్ గార్డెన్, ఆర్జీకె వై–జంక్షన్, విఆర్ కాలనీ, ఎన్ జిఆర్ 2వ దశ కెఎల్ఆర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపు, విఆర్ఆర్ హోమ్స్, పద్మజ ఎన్క్లేవ్, సెయింట్ ఆడ్రూ స్కూల్, లక్ష్మీ గణపతి కాలనీ, సాయి శ్రీనివాస్ కాలనీ, బాలాజీ నగర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకునే ప్రసక్తి లేదు

## - బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :హిందూ దేవతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసి మత విద్వేషాలు రెచ్చగొట్టేలా హిందువుల యొక్క మనోభావాలను కించపరిచేలా నిన్న చేసిన వ్యాఖ్యానాలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని బిజెపి ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనతో అస్తవ్యస్తం చేస్తుందని రాజకీయ పబ్బం గడుపుకోవటానికి మతతత్వ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించటాన్ని తప్పుబట్టారు. తెలంగాణలో అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ తెలంగాణ ప్రజానీకాన్ని తప్పుదారి పట్టిస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి సమాధానం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రొఫెసర్ చంద్రమౌళి, డాక్టర్ రాజు, జక్కుల రవి యాదవ్, రచ్చ చక్రధర్, ప్రధాన కార్యదర్శులు సాయి కిషోర్ మదన్ గౌడ్, ఉపాధ్యక్షులు శివకుమార్ గుప్త, కార్యదర్శులు శ్రీమతి లక్ష్మి, విత్తనాల సతీష్, ఓబీసీ నాయకులు వేణుమాధవ్, డివిజన్ నాయకులు జమ్ముల బాబు చౌదరి, యువ నాయకులు నరసింహారెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**నాగారం, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతల పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ పిలుపు మేరకు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పేవరకు బిజెపి నాయకులు, కార్యకర్తలు కోరుకునే ప్రసక్తే లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి హిందువులకు క్షమాపణ చెప్పాలని బిజెపి కీసర మండల నాయకులు డిమాండ్ చేశారు. బిజెపి కీసర మండలం అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు రాగుల అశోక్ ముదిరాజ్, కీసర మండల ప్రధాన కార్యదర్శులు నల్ల వెంకటరెడ్డి, అబ్రబోయిన నాగరాజ్ ముదిరాజ్, అన్నోజిగూడ మల్లారెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ ఉట్కూరి పవన్ గౌడ్, గోసుల శ్రీనివాస్, పొట్ట ఆంజనేయులు, శ్రీకాంత్ ముదిరాజ్, ఇస్తారి రామకృష్ణ ముదిరాజ్, భూత్ అధ్యక్షులు పండుగ మురళి, చంద్రమౌళి, బర్లపాటి ఆంజనేయులు, చిక్కుడు సత్యనారాయణ, బత్తుల ఆంజనేయులు, దుర్గం వేణు యాదవ్, సందీప్ ముదిరాజ్, కోల శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు,వేణు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలు నెరవేర్చని ప్రభుత్వాలు




**భువనగిరి, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :గత, ప్రస్తుత ప్రభుత్వాలు తెలంగాణ అమరవీరుల ఆశయాలు నెరవేర్చడంలో అమరుల కుటుంబాలను గుర్తించడంలో అలసత్వం పాటించాయని టి జాక్ కన్వీనర్ మెరుగు మధు, బిసి జాక్ నాయకులు కొత్త బాలరాజు అన్నారు.మలిదశ ఉద్యమ పోరాటంలో అసువులు బాసిన కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా బుధవారం వారు నివాళులర్పించారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తొలి మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల ఆశయాలను వారి కుటుంబాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని అన్నారు. ఉద్యమకారుల విషయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు వెంటనే అమలు చేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని కోరారు. సుర్వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమ నిర్మాణం చేసిన నాయకులను గుర్తించకపోవడం పార్టీల బావా దారిద్రాన్ని తెలియజేస్తుందని అన్నారు. శ్రీకాంత్ ఆచారి ఆత్మార్పణ తర్వాతనే తెలంగాణ ఉద్యమం ఉదృతమయిందన్న విషయాన్ని పాలకులు మరవద్దని సూచించారు. అమరుడు శ్రీకాంత్ చారి తల్లిని కూడా రాజకీయ విషయాల్లో అవమానపరిచారని, తెలంగాణకే సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాటూరు అశోక్, బిఆర్ఎస్ నాయకులు పెంట నరసింహ, ఇట్టబోయిన గోపాల్, కల్లూజూ సతీష్, ఉడత భాస్కర్ , రాళ్ళబండి కృష్ణా చారి, రాజు చారి, తంగళ్ళపల్లి గిరిధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ రఘు పుట్టిన రోజు వేడుకలు







**హైదరాబాద్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :సోమాజిగూడలోని మన తొలి వెలుగు న్యూస్ ఛానల్ కార్యాలయం లో ప్రముఖ జర్నలిస్ట్, సామాజిక ఉద్యమ కారుడు, పోరాట పటిమ కల్గిన నిక్కర్సైన తొలి వెలుగు ఛానల్ అధినేత రఘు గంజి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ పాల్గొని తన మిత్రుడు రఘుతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారానికి మడుగులొత్తే జర్నలిస్టులు, టీవీ చానళ్లు ఉన్న నేటి కాలంలో అనేక అవరోధాలను, ఆటంకాలను లెక్క చేయకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేర వేసి బాధిత వర్గాల తరుపున నిలబడు తున్న రఘు నిండు నూరేళ్లు చల్లగా ఉంటూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలి చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సేపాలజిస్ట్ ప్రశాంత్, భువన, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది. హెచ్1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025 లో 5 వేలకి పైగా హెచ్1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది. ట్రంప్ హెచ్1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీజూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబా ద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రైమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు. ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. భారత్ ఏ1ఆపై ఆధారపడకుండా ఆత్మనిర్భర్‌గా మారుతోంది, ఇది ట్రంప్ పునరాలోచనకు కారణం. ఆత్మనిర్భర్ భారత్ చొరవలో భారత్ స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తోంది. డీఆర్డీవో 'ప్రాజెక్ట్ కుశా' (ఎస్500 లెవెల్ ఎయిర్ డిఫెన్స్) అభివృద్ధి చేస్తోంది, 2028 నాటికి డెప్లాయ్ అవుతుంది. డ్రోన్స్.. భార్గవాస్త్ర (స్వార్మ్ డ్రోన్ న్యూట్రలైజేషన్) 2025లో టెస్ట్ అవ్వగా, డీ4అంటీడ్రోన్ సిస్టమ్ పాకిస్తాన్ కాన్ఫ్లిక్ట్‌లో విజయవంతమైంది. యాంటీడ్రోన్ టెక్, లేజర్ వెపన్స్ టీపీసీఆర్2025లో భాగం. సబ్‌మెరైన్స్: 80% ఇండిజినస్ టెక్‌తో అభివృద్ధి. ఎలక్ట్రో మాగ్నటిక్ ఏర్‌క్రాఫ్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎంఏఎల్) యుద్ధ నౌకలకు. శాటిలైట్ టెక్‌తో అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తోంది. ఇవి అమెరికా ఆంక్షలు విధిస్తే అమెరికాకే తీవ్ర నష్టం కలిగిస్తాయి. ట్రంప్ హెచ్1బీ మార్పు భారతఅమెరికా సంబంధాల్లో ఒక మలుపు తిరిగింది, కానీ ఇది భారత్ ఆత్మనిర్భరతను వేగవంతం చేస్తోంది. టాటా రద్దుటెక్ హెచ్చరికలు అమెరికా ఎకానమీకు హెచ్చరిక. దీర్ఘకాలంలో, భారత్ స్వయం సమద్ధి ద్వారా అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తుంది, ట్రంప్ పునరాలోచనలకు దారి తీస్తుంది.

# హిందువులంటే ద్వేషం.. మాటల్లోనే బయట పడింది!

**- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం**
**- కుషాయిగూడలో సీఎం దిష్టిబొమ్మ దహనం**







**కుషాయిగూడ, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవతలను అవమానించే వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడ బస్టాండ్ ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం పదవి హిందువుల ఓట్ల వచ్చిన విషయాన్ని మరిచిపోయి ప్రస్తుతం హిందూ మనోభావాలను దెబ్బతీయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులంటే కాంగ్రెసు, బిఆర్ఎస్ లకు ద్వేషమని, ఎంఐఎంతో మాత్రం మోకరిల్లి నడుస్తారని అన్నారు. బిజెపి ఎప్పుడూ అన్య మతాలను అవమానించ లేదన్నారు. హిందువులు ఇలాగే అవమానాన్ని భరిస్తారా%?% లేక ఒక్కటవుతారా?" అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ప్రతి ధ్వనించినట్లు బిజెపి చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ మండిపడ్డారు. "ఖబర్దార్ రేవంత్!" హిందువుల ఓట్లతో గెలిచి, దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన నిలదీశారు. సీఎం వ్యాఖ్యలు మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్లు కొమ్ము నర్సింగరావు, డి. నాదం, ఉప్పల్ అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్, జిల్లా జడ్ పీ మెంబర్ ఇస్లావత్ హరినాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, యువ మోర్చా నాయకులు వి. రాంబాబు, వెంకట్ యాదవ్, మహిళా నాయకురాలు కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ దుర్గామాత దేవాలయ నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు






**మల్లాపూర్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ డివిజన్ కె ఎల్ రెడ్డి నగర్ కాలనీలోని శ్రీ దుర్గామాత దేవస్థానం నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, కె ఎల్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారిలక్ష్మారెడ్డి**






**కాప్రా, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని మెహెర్ బాబా (బి) కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, యు. హనుమంతు, అధ్యక్షుడు జి. ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్. నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ సంక్షేమ సంఘం సమిష్టిగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి సూచించారు. కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని బుధవారం అభినందించారు. కాలనీలోని సమస్యలను వేగంగా పరిష్కరించి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. ఇటీవల నిర్వహించిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాలనీ అధ్యక్షులు బాసుపల్లి నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. మనోహర్, కోశాధికారి ఎస్. జ్ఞానేశ్వర్ గౌడ్ లతో పాటు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజాసింగ్, వినోద్ కుమార్ గౌడ్, సర్దార్, శంకర్, ఐలయ్య, అశోక్, శ్రీనివాస్, జీవన్ గౌడ్, సురేందర్ రెడ్డి, శేఖర్, సందీప్ రెడ్డి, చాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనా రంగానికి పమ్రాద ఘంటికలు..!

ఈ మాట నమ్మశక్యం గానిది. కారణం పరిశోధన లేని వైజ్ఞానిక పురోగతి లేదు. వైజ్ఞానిక అభివృద్ధి లేని సమాజ పురోగమనమూ లేదు. ఈ రంగంలో పోటీపడి ముందు నిలబడలేని దేశాలు ఎంత సంపద,ఎంత సంస్కృతి, ఎంత చరిత్రవున్నా ముందుకుపోలేవు. శాస్త్ర సాంకేతికాభివృద్ధి పైనే ఆధునిక ప్రపంచం నడుస్తోంది. అమెరికా ప్రపంచాధిపత్యం కూడా దీని వల్లనే సాగుతోంది. కానీ ఆశ్చర్యంగా అమెరికా తన పరిశోధనా కార్యక్రమాలకు కత్తెర వేస్తోందట. ఫెడరల్ సైంటిస్టులను ఇంటికి పంపుతున్నారట. జాతీయ ఆరోగ్య సంస్థకు (ఎన్.హెచ్.ఐ) ఏకంగా ఈ సంవత్సరం 8 బిలియన్ డాలర్లు, వచ్చే ఏడు 18 బిలియన్ డాలర్లు కోత పెడుతున్నారట. జాతీయ సైన్సు ఫెడరేషన్ బడ్జెట్లో 5బిలియన్ డాలర్లు తగ్గించేశారట.

నాసాకు సైతం 25 శాతం నిధుల కోత పడిందట. ఇక విశ్వవిద్యాలయాల సంగతి సరేసరి. "మీ నిధులు మీరు సమకూర్చుకోండి. దాతల్ని వెతుక్కోండి. మీ పరిశోధనలు సాగించుకోండి" అని ఫెడరల్ ప్రభుత్వం తేల్చి చెప్పేస్తోందట. ఒక్క ఆయుధాల పరిశోధనే దీనికి మినహాయింపు! దీంతో శాస్త్రవేత్తలు అమెరికా నుంచి వలస కట్టేందుకు సిద్ధమవుతు న్నారు. 'నేచర్ కెరీర్స్'

కథనం ప్రకారం ఏకంగా 32 శాతం యూరపు బాట పడతామంటున్నారు. 'నేచర్ పోల్'లో పాల్గొన్న వారిలో 72 శాతం అగ్ర రాజ్యానికి వీడ్కోలు చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. ఇక యూరపులో చూస్తే అక్కడా నిధులు లేవు. ఎప్పుడూ ఒడిదుడుకులు. జీతాలు తక్కువ. శాస్త్రవేత్తలు తమ పరిశోధనను వదిలేసుకుని ఉన్న ఫళాన ఎక్కడికో వెళ్లిపోలేరు. ఎంత చెడ్డా ఇప్పటికీ అమెరికాదే విజ్ఞానాధిపత్యం గాబట్టి సీనియర్లు అక్కడే ఎలాగో సర్దుకుపోదామను కుంటున్నారు! ఒకప్పుడు సింగపూర్ మంచి జీతాలిచ్చి, ఉత్తమ వసతులు కల్పించి, గొప్ప దార్శనికతతో శాస్త్రవేత్తల్ని ఆకర్షించింది. అక్కడి మంచి స్కూళ్లు, ఆరోగ్య వ్యవస్థలు, భద్రత, రవాణా, స్వచ్ఛ వాతావరణం కూడా దీనికి తోడ్పడ్డాయి. జర్మనీ నుంచి 1930లలో వందలాది వైజ్ఞానికులు అమెరికా వచ్చారు. కానీ అప్పటి కారణం వేరు. అప్పుడక్కడ వారికి భద్రత లేదు. ప్రస్తుతం కృత్రిమ మేధ, బయో టెక్నాలజీ, సెమీ కండక్టర్స్, అంతరిక్షం, క్వాంటం రంగాల్లో ఎవరిది ఆధిక్యవెూ వారిదే ప్రపంచాధిపత్యం. దీన్ని "గ్లోబల్ టెక్ పోటీ" అంటున్నారు. ఈ పరుగులో 84.3. పాయింట్లతో అమెరికా అగ్ర భాగాన వుంది. చైనా 65.6 పాయింట్లతో దాని వెంట పరుగిడుతోంది.

యూరపు మూడో స్థానంతో సరిపెట్టుకుంది. మిగిలినవి వాటి దరిదాపుల్లో లేవు. మన దేశం 15.2 పాయింట్లతో పదో స్థానంలో వుంటే మనకన్నా రష్యా, కెనడా, ఆస్ట్రేలియా, ఇటలీ, స్పెయిన్లు వెనకబడ్డం విశేషం. "అలాంటప్పుడు అమెరికా యూరపుల నుంచి శాస్త్రవేత్తలు మన దేశానికి వలస వస్తారా" అంటే అలా ఏమీ కనపడ్డం లేదంటారు నోబెల్ అవార్డు గ్రహీత రామకృష్ణన్. కారణం అంతర్జాతీయ ప్రమాణాల పరిశోధనా సంస్థలు మనకు తక్కువ. మన ఐఐఎస్‌సి, ఎన్‌సిబిఎస్, టిఐఎఫ్ఆర్, ఐఐఎస్ఇఆర్, ఐఐటి లు లాంటివి ఒక్కొక్కటి ఒకటి రెండు రంగాల్లో అగ్ర భాగాన వుంటే వుండొచ్చు గానీ మొత్తంగా సంస్థలుగా చూస్తే వాటి నాణ్యత ప్రపంచంతో పోటీ పడగలది కాదు. దీర్ఘకాలిక బేసిక్ రీసెర్చ్‌కి అవకాశాలు వుంటేనే అమెరికా నుంచి శాస్త్రవేత్తలు తరలి వస్తారు. ఇందులో మనం అమెరికా చైనా, యూరపులతో తూగలేకున్నాం. ఇక మొదటి 100 అత్యున్నత విశ్వవిద్యాలయాల్లో మనది ఒక్కటీ లేదు. ఇక నిధుల దగ్గరకు వస్తే పరిశోధనా రంగానికి మనం వెచ్చిస్తున్నది జిడిపి లో కేవలం 0.7 శాతం. చైనా వ్యయంతో పోలిస్తే ఇది మూడో వంతు కూడా లేదు.

# వైయస్సార్ సేవా సంఘం లోగో, వెబ్ సైట్ ప్రారంభం




**విజయవాడ, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :వైయస్సార్ సేవా సంఘం లోగో, వెబ్ సైట్ ను విజయవాడ తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ సేవా సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అభినందనలు తెలిపారు. వైయస్సార్ సేవా సంఘం నాయకులు మల్లు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు సాతాల గోపాల్, పి. రామచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రంగారెడ్డి, రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న కీసరలో 200వ జ్ఞాన మాల కార్యక్రమం



కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న 200వ జ్ఞాన మాల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుకీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర జంగయ్య యాదవ్ ను ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బలిదే రమేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బక్కని నర్సింగ్ రావు, గోధుమకుంట గ్రామ మాజీ ఎంపీటీసీ మంచాల ప్రవీణ్ కుమార్, కీసర గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్, సంయుక్త కార్యదర్శి కట్ట శంకరయ్య, మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్, కానుకుర్తి ఋషిక్ తదితరులు పాల్గొన్నారు.

- (కీసర, తెలంగాణ దిశ)

# గుండెపోటుతో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హఠాన్మరణం..



**కాప్రా, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడకు చెందిన ప్రముఖ నాయకుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (55) బుధవారం హఠాన్మరణం చెందారు. కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి ప్రయాణంలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హాస్పిటల్ లో చికిత్స పొం దుతూఆయన ప్రాణాలు కో ల్పోయారు. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డి మృతి విషయం తెలిసిన వెంటనే స్థానిక ప్రజలు, అభిమానులు, రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి ప్రాంతంలో మంచి ప్రజా సేవకుడిగా పేరుపొందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. గురువారం కుషాయిగూడలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుషాయిగూడలో విషాద వాతావరణం నెలకొంది. సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక మృతి పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# టీఎస్ఐఐసి కాలనీలో డ్రైనేజీ పనులపై కార్పొరేటర్ ఆగ్రహం

## నాసిరకం నిర్మాణాలపై తక్షణ చర్యలకు ఆదేశం - "తెలంగాణ దిశ" కథనానికి స్పందన


డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపం

- ఇసుకకు బదులు రోబో సాండ్ వినియోగంపై అభ్యంతరాలు

కాప్రా, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ) :కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో జలమండలి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల నాణ్యతపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్లు కక్కుర్తి పడి, నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాణాలకు విరుద్ధంగా రోబో సాండ్ వాడకంనిర్మాణ పనుల్లో ఇసుక (నది ఇసుక) వాడవలసిన స్థానంలో కాంట్రాక్టర్లు పూర్తిగా రోబో సాండ్ (కృత్రిమ ఇసుక) ను వినియోగిస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, డ్రైనేజీ పైప్‌లైన్ల మన్నికను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. నిర్మాణ పనుల్లో ఇంతటి స్పష్టమైన లోపం కనిపిస్తున్నప్పటికీ, జలమండలి అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాంట్రాక్టర్ల నుంచి "తాయిలాలు" (లంచాలు) తీసుకుని అధికారులు నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేశారనడానికి ఇది ఒక నిదర్శనమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. చర్లపల్లి డివిజన్ చక్రపురం కాలనీలో, ఏఎస్ రావు నగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనుల్లో పూర్తిగా నాసిరకంగా కొనసాగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా, నిర్మాణ పనుల భవిష్యత్తును పణంగా పెడుతున్నా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణంలో జరుగుతున్న ఈ నాణ్యతా లోపాలపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతను తనిఖీ చేసి, నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లు, సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే, కొన్ని సంవత్సరాలలోనే పైప్‌లైన్‌లు దెబ్బతిని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యే ప్రమాదం ఉందని ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చర్లపల్లి డివిజన్ చక్రిపురంలో

తెలంగాణ దిశ www.telanganadishaepaper.com 03 Dec 2025 - Page 2, Cell No: 99511 36595





**ఏఎస్ రావునగర్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ) :** ఏఎస్ రావునగర్ డివిజన్‌లో టిఎస్ఐఐసి కాలనీలో చేపట్టిన భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) నిర్మాణంలో నాణ్యతా లోపాలు ఉన్నాయంటూ స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"తెలంగాణ దిశ"** దినపత్రికలో బుధవారం ప్రచురితమైన "డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపం"... "ఇసుకకు బదులు రోబో సాండ్ విని యోగంపై అభ్యంతరాలు" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో కొనసా గుతున్న డ్రైనేజీ పనులను జలమండలి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) అలేఖ్యతో కలిసి ఆమె క్షుణ్ణంగా పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంట్రాక్టు సంస్థ పనుల్లో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలను పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. నాసిరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యవేక్షణలో భాగంగా కాలనీలో నిర్మిస్తున్న డ్రైనేజీ వ్యవస్థ మొత్తం కేవలం రోబో సాండ్‌తోనే నిర్మించినట్లు గుర్తించారు. మ్యాన్‌హోల్ ఛాంబర్లకు క్యూరింగ్ (తగినంత నీరు పోసి గట్టిపడేలా చేయడం) చేయకుండానే వాటిపై కప్పులు వేసినట్లు గమనించారు. ఈ తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రశ్నించిన కార్పొరేటర్, వెంటనే కాంట్రాక్టర్‌ను పిలిపించి నిర్మాణంలో ఉన్న ఛాంబర్లను తెరిపించి లోపాలను పరిశీలించాలని ఆదేశించారు. తన నివాస ప్రాంతంలోనే ఇంత నాణ్యత లోపంతో పనులు చేపడితే ఎంతకాలం ఉంటుందని ఆమె అధికారులను నిలదీశారు. దీనికి స్పందించిన ఏఈ అలేఖ్య నాణ్యత లేని డ్రైనేజీ ఛాంబర్లను పునరుద్ధరిస్తామని కార్పొరేటర్‌కు హామీ ఇచ్చారు.

# సాకేత్ టవర్స్ వద్ద రాహో టైర్స్ (ఎంఆర్ఎఫ్) షోరూం ప్రారంభం

## ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం







**ఏఎస్‌రావునగర్, డిసెంబర్ 03, (తెలంగాణ దిశ) :** ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని రాధిక-దమ్మాయిగూడ ప్రధాన రహదారిలో సాకేత్ టవర్స్ వద్ద ఎంఆర్ఎఫ్ టైర్స్ ఫ్యాక్టరీ ఔట్ లెట్ రాహో టైర్స్ షోరూమ్‌ను బుధవారం ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రా జశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. షోరూమ్ నిర్వాహకులు బద్దం సచిన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఔట్ లెట్ స్థాని కంగా వాహనదారులకు అన్ని రకాల టైర్ల సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ వ్యాపారాలు అభివృద్ధి చెందడం ఆర్థిక పురోగతికి దోహదం చేస్తుందని చెప్పారు. ఇలాంటి వాణిజ్య కేంద్రాలు స్థానికులకు ఉపాధి అవకాశాలు, సేవల లభ్యత, వ్యాపార ప్రోత్సాహం అందజేస్తాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన సేవలను అందించాల ని సూచించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ వ్యాపార శ్రేణులు పెరగడం, ఆర్థిక కార్యకలాపాలు విస్తరించడం నగర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రాహో టైర్స్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బండారి నీలం రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ టైర్స్ ఫ్యాక్టరీ డిస్ట్రిక్ట్ మేనేజర్ అమరనాథ్, కాంగ్రెస్ నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, బిజెపి నాయకులు తుమ్మల సంధ్యారెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, కనుకుల రజి నీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్, కనుకుల రజినీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, పృథ్వి, సాయిరెడ్డి, చెన్నారెడ్డి, బద్దం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభమైన రాహోటైర్స్‌షోరూం ద్వారా ప్రాంతీయవాహనదారులకు టైర్లు, ఫిట్టింగ్, సర్వీసింగ్ తదితర సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.



# లంచాలు తీసుకొని అభివృద్ధి చేస్తున్నా..

## వైరల్ గా మారిన కామెంట్స్

**ఏలూరు,తెలంగాణ దిశ :**ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేల తీరు ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు కూటమిలో క్రమశిక్షణను ప్రశ్నిస్తున్నాయి. శాసనసభలో బిజెపి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. జగన్ హయాంలో సినీ ప్రముఖులు కలిసినప్పుడు జరిగిన పరిణామాలపై స్పందించారు. ఎగతాళిగా మాట్లాడారు. చిరంజీవి ప్రస్తావన తీసుకురావడంతో మెగా అభిమానులు ఆగ్రహంగా ఉన్నారు. అయితే ఈ వివాదం పై సీఎం చంద్రబాబు కూడా స్పందించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సరిగ్గా ఇటువంటి సమయంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల లంచాల పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ప్రముఖ జర్నలిస్టు జాఫర్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అవినీతితో పాటు ఎమ్మెల్యేల ఆదాయంపై ప్రశ్నించారు. అయితే దీనిపై మనసులో ఉ న్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు బొలిశెట్టి. తనతో పాటు నూటికి 99 మంది ఎమ్మెల్యేలు ఇలానే చేస్తున్నారు అంటూ ఆయన చెప్పుకు రావడం విశేషం. వాత పెట్టేది మేమే.. వెన్న పూసేది మేమే.. అలాగే ప్రతి అంశంలోనూ డబ్బుల లావాదేవీలు నడుస్తాయని చెప్పుకొచ్చారు. నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయల వరకు లంచాలు వస్తాయని బహిరంగంగానే ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎమ్మెల్యేలకు ఎక్కువగా ఆదాయం సమకూరుతోందని? తనకు కూడా అదే మాదిరిగా వచ్చిందని బొలిశెట్టి నిర్మొహమాటంగా చెప్పడం విశేషం.అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలు కూటమిని ఇరకాటంలో పెడుతున్నాయి. ప్రస్తుతం మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం నడుస్తోంది. ఎమ్మెల్యేలు క్రమశిక్షణతో మెలగాలని మూడు పార్టీల నాయకత్వాలు సూచించాయి. కానీ ఎమ్మెల్యేలు స్వేచ్ఛకు మించి మాట్లాడుతున్నారు. తమ పార్టీలతో పాటు కూటమికి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొలిశెట్టి అలా స్పందించేసరికి.. సోషల్ మీడియాలో ఈ అంశం వైరల్ గా మారింది. తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు బొలిశెట్టి శ్రీనివాస్. అప్పట్లో అల్లు అర్జున్ సినిమా విషయంలో సైతం అతిగా స్పందించా రన్న విమర్శ ఉంది. అప్పట్లో హై కమాండ్ గట్టిగానే హెచ్చరించినట్లు ప్రచారం జరిగింది. ఇప్పుడు లంచాలు సహజం అన్నట్టు.. ఏకంగా ఓ మీడియా ఇంటర్వ్యూలోనే బొలిశెట్టి వ్యాఖ్యానించడం వివాదాస్ప దంగా మారుతోంది. మరి దీనిపై జనసేన నాయకత్వం, కూటమి ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.నేను పదవిని అడ్డంపెట్టుకుని లంచాలు తీసుకుంటున్నా..దోచుకున్న సొమ్ముతో అభివృద్ధి చేద్దాం అని సిగ్గులేకుండా చెప్తున్నా నేను..

# త్వరలో టీడీపీ కమిటీలు

**గుంటూరు,తెలంగాణ దిశ :**టీడీపీ రాష్ట్ర కమిటీ ఎలా ఉండబోతోంది.. ఎవరెవరికి ఈ సారి అవకాశాలు ఉంటాయి.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు సీఎం చంద్రబాబు త్వరలో టీడీపీ స్టేట్ కమిటీ ఏర్పాటు జరుగుతుందని స్పష్టత ఇవ్వడంతో పార్టీ వర్గాల్లో చర్చ మొదలయి ంది.. ఆ దిశగా ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సమావే శాలు ముగిసాయి. అసలు తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు ఎలా ఉండబోతున్నాయి? టీడీపీలో సంస్థాగత మార్పులపై చర్చ. తెలుగుదేశం పార్టీలో సంస్థాగత మార్పులు..క్రియాశీల పదవులు, మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరులోగా మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది.. దీంతో పాటు త్వరలో జిల్లా కమిటీలను పూర్తి చేసి ఆ తర్వాత రాష్ట్ర టీడీపీ కార్యవర్గం ఏర్పాటుపై దృష్టి పెట్టనుంది టీడీపీ అధిష్టానం.. ఆ క్రమంలో రాష్ట్ర టీడీపీ కమిటీకి సంబంధించి పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జిల్లా కమిటీలు పూర్తి చేసి వెంటనే స్టేట్ కమిటీలపై దృష్టి పెట్టనున్నారు. యువత, మహిళలకు ఎక్కువగా అవకాశాలు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.. యువతను బాగా ఎంకరేజ్ చెయ్యాలనే అలోచనలో పార్టీ అధిష్టానం ఉందంట. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోందంట.. ఎన్నికల సమయంలో పార్టీకి సేవలు అందించిన వారికి , టికెట్లు రానివారు.. అదే విధంగా మహిళలకు ఈసారి కమిటీల్లో ప్రాధాన్యత దక్కనుంది. కార్యకర్తలుగా కెరీర్ ప్రారంభించి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నేతలకు అవకాశాలు రానున్నాయి. సీఎం చంద్రబాబు కూడా



ఇదే అంశాన్ని నేతలకు చెబుతున్నారు. పార్టీతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారి గురించి ఆరా. పార్టీ పదవులు తీసుకోడానికి ఎవరెవరు సుముఖత వ్యక్తం చేస్తున్నారు? ఎవరు నామినేటెడ్ పదవులు అడుగుతున్నారనే అంశంపై కూడా హైకమాండ్ స్పష్టత తీసుకుంటోంది. జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు జరిగిన తర్వాత రాష్ట్ర కమిటీపై దృష్టి పెట్టనున్నారు. కొంతమంది నామినేటెడ్ పదవులు కోరుకుంటున్నారు, పార్టీ పదవులు నిర్వహించేందుకు అంత సుముఖంగా లేరు. వీరిని కూడా దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. ఆ దిశగా జిల్లాల వారీగా యువ నేతలు, మహిళా నేతల లిస్ట్ రెడీ అవుతోందంట. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలని సూచనలు. ఇదే విధంగా పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని సీఎం పదే పదే చెబుతున్నారు.

# వైసీపీ యూ టర్న్..!




**గుంటూరు,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయితే వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని జగన్ దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకపోతే తప్పుడు సంకేతాలు వెళతాయని, నేతలు కూడా గ్రామ, పట్టణ స్థాయిలో డీలా పడే అవకాశముందని జగన్ భావిస్తున్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీకి దిగితే ఖచ్చితంగా పార్టీ ఎదుగుదలకు అది కారణమవుతుందని వైఎస్ జగన్ భావిస్తున్నారు. అందుకే ఇటీవల జరిగిన నేతల సమావేశంలో బూత్ లెవెల్ కమిటీలు వేయాలని జగన్ ఆదేశించారు. బూత్ లెవెల్ కమిటీల నుంచి పార్టీని బలోపేతం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలోనే జగన్ ఉన్నారని తెలిసింది. పులివెందుల ఎంపీటీసీ ఉప ఎన్నిక చూసిన తర్వాత కొందరు నేతలు స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉండాలని జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. అయితే జగన్ మాత్రం ఇందుకు అంగీకరించలేదు. ఓటమికి భయపడి ఎన్నికల్లో పోటీ చేయకపోవడం కార్యకర్తల్లోనూ, గ్రామీణ నాయకత్వంలోనూ అసహనం ఏర్పడుతుందని జగన్ అంచనా వేశారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయడం వల్ల రెండు ఉపయోగాలుంటాయని జగన్ అంచనా వేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుంది. రెండు గ్రామ స్థాయిలో అధికార, విపక్ష వర్గాలుగా విడిపోయి వచ్చే ఎన్నికలకు తమకు అడ్వాంటేజీగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తలపడాల్సిందేనని జగన్ నేతలకు ఇప్పటికే సూత్రప్రాయంగా చెప్పారని తెలిసింది. నియోజకవర్గ ఇన్ ఛార్జులు కూడా తమ ప్రాంత పరిధిలోని పార్టీకి నమ్మకమైన నేతలకు, కార్యకర్తలకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కూడా జగన్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఏడాది మొదట్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అసలు పార్టీ పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో అంచనా వేసుకోవడానికి కూడా ఈ ఎన్నికలు ఉపయోగపడతాయని జగన్ భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే లోపు జిల్లా, నియోజకవర్గ, బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసే పనిలో ఉండాలని నేతలకు జగన్ ఆదేశించారట. ఈ ఎన్నికల తర్వాత పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా వెంటనే దానికి స్పందన భారీగా వచ్చే అవకాశముందన్న అంచనాల్లో వైసీపీ అధినేత జగన్ ఉన్నారు.

# అమరావతికి హైస్పీడ్ కారిడార్..

## కోల్‌కతా-చెన్నై హైవేకి సమాంతరంగా నిర్మాణం



**విజయవాడ,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, మౌలిక వసతుల కల్పన, హైస్పీడ్ కారిడార్లపై ఫోకస్ చేసింది. ఎప్పటికప్పుడూ కేంద్ర ప్రభుత్వంతో వందే భారత్ రైళ్లు పెంచడం, బుల్లెట్ రైలు అవకాశాలపై చర్చలు జరుపుతూనే.. రాష్ట్రంలో వీలున్నచోట హైస్పీడ్ కారిడార్ల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీకి మరో హైస్పీడ్ కారిడార్ రానుంది. కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారి-16 ఏపీ మీదుగా వెళ్తుండగా.. దీనికి సమాంతరంగా ఒక కొత్త హైవే నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహ దారుల మంత్రిత్వశాఖ (మోర్త్) నిర్ణయం తీసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి ఏపీ మీదుగా తమిళనాడు రాజధాని చెన్నైకి గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ నిర్మించేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌పై మోర్త్ ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఇందుకోసం సలహా సంస్థను ఎంపికచేసి, హైవే ఎలా నిర్మించాలనే దానిపై అధ్యయనం చేయించనుంది. ఇప్పటికే కోల్‌కతా-చెన్నై హైవేలో భాగంగా కత్తిపూడి-కాకినాడ నుంచి ఒంగోలు వరకు జాతీయ రహదారి 216 ఉంది. కేంద్రం తాజాగా కోల్‌కత్తా నుంచి చెన్నై మధ్య హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త హైవే విశాఖపట్నం సిటీకి సమీపం నుంచి వెళ్లుంది. విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌తో హైస్పీడ్ కారిడార్ కలపనున్నారు. తద్వారా గుంటూరు అవతల అదే ఔటర్ రింగ్ రోడ్ నుంచి మిగిలిన భాగం కొనసాగుతుంది. ఆ మార్గాన్ని చెన్నై వరకు నిర్మించకపోయినా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మధ్య కోల్‌కతా-చెన్నై హైవేలో కలపాలని మోర్త్ ప్లాన్ చేసింది. దీన్ని పూర్తి స్థాయిలో చెన్నై వరకు కొనసాగిస్తేనే గ్రీన్‌ఫీల్డ్‌తో పాటు, యాక్సెస్ కంట్రోల్ హైవే నిర్మాణం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత కోల్‌కతా-చెన్నై హైవే మీద వాహనాల రద్దీ అధికంగా ఉంది. రోజురోజుకూ విపరీతంగా రద్దీ పెరుగుతుండటంతో ఈ హైవే అవసరం ఉంది. కానీ పూర్తి మార్గంలో ఆరు వరుసలు నిర్మించ లేదు. కొన్ని ప్రాంతాల్లో 4 లేన్లు మాత్రమే ఉన్నాయి. దాంతో వాహనాలు వేగంగా వెళ్లే అవకాశం లేదు. ఈ కారణంతో కోల్‌కతా-చెన్నై హైవేకి సమాంతరంగా మరొక హైస్పీడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే వాహనదారులకు భారీ ఊరట కలుగుతుంది. ఈ హైవే కొత్త ప్రాంతాల మీదుగా వెళ్లడంతో అవి అభివృద్ధి చెందేందుకు అవకాశాలుంటాయి. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు 7 హైవేల మీదుగా వెళ్తుంది కనుక అభివృద్ధి జరిగేందుకు వీలుంటుంది. హైస్పీడ్ కారిడార్ అందుబాటులోకి వస్తే ఉత్తర, తూర్పు భారత్.. దక్షిణాది రాష్ట్రాలను అనుసంధానం చేస్తుందని మోర్త్ భావిస్తోంది. విజయవాడ, అమరావతి చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు హైస్పీడ్ కారిడార్ వెళ్లే సమీపం ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతుంది. కొత్త కంపెనీలు, పరిశ్రమలు వస్తాయి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం అమరావతికి మరింత ప్రయోజనం చేకూర్చు తుంది. నెల రోజుల్లో ఈ హైస్పీడ్ కారిడార్‌పై స్పష్టత రానుంది. మోర్త్ ఉన్నతాధికారులు ప్రాజెక్టు ఎలైన్‌మెంట్ల తయారీని పరిశీలిస్తు న్నారు. ఎలైన్‌మెంట్ మీద కసరత్తు పూర్తయితే ఖరగ్‌పూర్- చెన్నై హైస్పీడ్ కారిడార్ వెళ్లే రాష్ట్రాల ప్రభుత్వాలతో సమావేశమై, వారి పర్మిషన్, అభ్యంతరాలు స్వీకరించి తుది ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయం, భూసేకరణ కీలకం కానున్నాయి.

# భూ భారతితో సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం



**నల్గొండ,తెలంగాణ దిశ :** సూర్యాపేట జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల రైతులు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు త్వరలోనే పరిష్కారం లభించబోతుంది. వారు ఎదుర్కొంటున్న సీలింగ్ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ధరణి పోర్టల్ వల్ల వచ్చిన చిక్కులు తొలగిపోనున్నాయి. దాదాపు 3 వేల ఎకరాల భూమి రైతుల చేతుల్లోకి రానుంది. ధరణి పోర్టల్ వల్ల తలెత్తిన సమస్యకు భూభారతి చట్టంతో పరిష్కారం లభించడమే కాక.. రైతులకు పట్టాలు వచ్చేందుకు మార్గం సుగమం అయ్యింది. ధరణి పోర్టల్ వచ్చాక సూర్యాపేట జిల్లా, నూతనకల్, మద్దిరాల మండలాల్లోని పలు సర్వే నంబర్లలో ఉన్న 1800 ఎకరాల భూములతో పాటుగా మరో 1200 ఎకరాల భూములను సైతం ధరణి పోర్టల్‌లో సీలింగ్ కింద నమోదు చేశారు. దీంతో రెండు మండలాల్లోని 9 గ్రామాల్లో ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులు.. చాలా సంవత్సరాల నుంచి రైతు బంధు, క్రాప్ లోన్లు అందక ఇబ్బంది పడ్డారు. వీటిల్లో 1,842 ఎకరాల భూమి కేవలం ముగ్గురి పేరు మీదే ఉంది. నిజాం కాలంలో ఎర్రబాడు దొరగా పేరు పొందిన జెన్నారెడ్డి ప్రతాపరెడ్డికి.. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో లక్షన్నర ఎకరాల భూమి ఉండేది. అయితే తెలంగాణ సాయుధ పోరాట సమయంలో జెన్నారెడ్డికి చెందిన వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారు. అలానే 1972లో భూసంస్కరణలు అమల్లోకి రావడంతో.. చట్ట ప్రకారం ఆ కుటుంబం వద్ద ఉండాల్సిన భూములు మాత్రమే ఉన్నాయి. మిగిలిన భూములన్ని రైతులకు పంచారు. అయితే అప్పటి రెవెన్యూ రికార్డుల్లో.. పట్టాదారు కాలమ్‌లో ప్రతాపరెడ్డి భార్య, కొడుకుల పేర్లు రాగా.. కాస్తుదారు కాలమ్‌లో మాత్రం ఆ భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లు వచ్చాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఈ రైతులు సాగు చేసుకుంటున్న భూములు సీలింగ్ కిందకు పోయాయి. కారణం.. ధరణి పోర్టల్‌లో కాస్తుదారుల పేర్లు తొలగించారు. కేవలం ఈ భూములకు పట్టాదారులుగా ప్రతాపరెడ్డి కొడుకులు శ్యాంసుందర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఆయన భార్య సుభద్రమ్మ పేర్లు వచ్చాయి. ఇక వీరిలో కూడా ఒక్క శ్యాంసుందర్‌రెడ్డి పేరు మీదనే 1,533 ఎకరాల భూమి నమోదు అయ్యింది. సుధీర్‌రెడ్డి పేరు మీద 174 ఎకరాలు, సుభద్రమ్మ పేరు మీద135 ఎకరాల భూమి రికార్డుల్లోకి ఎక్కింది. అయితే గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్‌లో ఎంజాయ్‌మెంట్ కాలం ఎత్తి వేశారు. కేవలం పట్టాదారు కాలం మాత్రమే ఉండటంతో.. ఈ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు పాస్ పుస్తకాలు లభించ లేదు. దీంతో వారు అన్ని ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. తమ సమస్యను పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలంటూ అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది. అయితే వీరి సమస్యకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి ద్వారా పరిష్కారం లభించింది. భూభారతిలో ఎంజాయ్మెంట్ కాలమ్‌ను పునరుద్ధరించారు. దీంతో ఈ మండలాల రైతులకు పట్టాలు ఇచ్చేందుకు అవకాశం లభించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం నుంచి నూతనకల్, మద్దిరాల మండలాల్లో సర్వే చేపట్టనున్నారు. ఇందుకోసం మొత్తం 16 టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కో మండలంలో8 టీమ్‌లు 45 రోజుల పాటు సర్వే చేయనున్నాయి. సర్వే ముగిసిన ఆ తర్వాత అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు అందజేయనున్నారు.

# 100 రూపాయలతో రిజిస్ట్రేషన్




**కాకినాడ,తెలంగాణ దిశ :** ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. అక్టోబర్ నుంచి గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునేలా నిర్ణయం తీసుకుంది. పది లక్షల రూపాయల విలువ కలిగిన భూములకు 100 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకునే వేసులుబాటు కల్పించింది. అంతకుమించి అయితే వేయి రూపాయల రుసుము తీసుకోనుంది. గ్రామ సచివాలయాల్లోనే ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగనుంది. దీని ద్వారా ప్రజలకు మరింత సులువైన సేవలు అందించినట్టు అవుతుంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా ఆనందించదగ్గ విషయమే. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి కలిగిన పట్టాదారుల్లో లక్షలాదిమంది జీవించలేరు. కానీ వారి పేర్లతో ఇప్పటికీ పట్టాలు కొనసాగుతున్నాయి. ఇది భూ హక్కుదారులకు ఇబ్బందికరమే. వెబ్ లాండ్ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 85, 41,002 మంది పట్టాదారులు ఉన్నారు. వారిలో 3,91,405 మంది ఇప్పటికే మరణించారు. అంటే మొత్తం పట్టాదారుల్లో 4.58 శాతం మంది జీవించలేరు అన్నమాట. ఈ భూములు వారసుల స్వాధీనంలోనే ఉన్నా వారి పేర్లతో బదిలీ కాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. భూ బదలాయింపులకు గాను తక్కువ రుసుముతో గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు చేపట్టింది. అక్టోబర్ నుంచి ఈ కొత్త విధానం అమలు కానుంది. వారసత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఒక శాతం స్టాంప్ రుసుము చెల్లించాలి. దశాబ్దాలుగా తమ వద్ద ఉన్న భూములను మళ్లీ రుసుము కట్టాలన్న ఆవశ్యకత ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే అంత మొత్తంలో భరించలేని వారు ఉన్నారు. కుటుంబ సభ్యుల మధ్య వాటాల సమస్యలు తేలక పోవడం వల్ల రిజిస్ట్రేషన్లు ముందుకు సాగలేదు. భూమి బదలాయింపు కాకపోవడంతో చాలామందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కడం లేదు. రైతు భరోసా వంటివి వర్తింపు కావడం లేదు. బ్యాంకు రుణాలు లభించడం లేదు. అవసరానికి భూమి విక్రయించేందుకు అవకాశం లేకుండా పోతోంది. అందుకే సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం అమలయితే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి ప్రయోజనం కలగనుంది. అయితే సచివాలయాల్లో వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్కు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ అక్కడ సిబ్బందికి శిక్షణ, కంప్యూటర్లు, పరికరాలు అవసరం అవుతాయి. అయితే వారానికి ఒకటి రెండు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది. అయితే సచివాలయాల్లోన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు భారీగా ఖర్చు కానుంది. ప్రజలకు సులభతరం చేసే పనిలో భాగంగా ప్రభుత్వంపై ఇప్పుడు ఆర్థిక భారం పడనుంది. అందుకే దీనిపై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. కానీగత ఏడాదిలో భారీగా వచ్చిన ఫిర్యాదులతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే గ్రామ సచివాలయాల్లో ఈ రిజిస్ట్రేషన్ ఎంత వరకు విజయవంతం అవుతుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి.


# వరంగల్ లో గార్మెంట్స్ ప్రొడక్షన్!

**వరంగల్,,తెలంగాణ దిశ :**వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ తన ఉత్పత్తి ప్రారంభించింది. రోజుకు1.1 మిలియన్ పిల్లల దుస్తులు తయారు చేయగల సామర్థ్యం దీని సొంతం. త్వరలోనే పూర్తి స్థాయి ఉత్పత్తికి చేరుకుంటామని కంపెనీ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ కొత్త మార్కెట్లపై దృష్టి సారించి, రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని భావిస్తోంది. అలానే తెలంగాణలో మరో చోట కిటెక్స్ రెండో ప్లాంట్ ఏర్పాటుకు రెడీగా ఉంది. వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్‌లో పార్క్‌లో ఏర్పాటు చేసిన కేరళకు చెందిన కిటెక్స్ గార్మెంట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. కిటెక్స్ అప్పారెల్ పార్క్స్ అనే అనుబంధ సంస్థ ఈ యూనిట్‌ను నిర్వహిస్తోంది. తెలంగాణలో రెండు పెద్ద ప్రాజెక్టులను కిటెక్స్ ప్రతిపాదించింది. వీటిల్లో ఇది ఒకటి. ఇక వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ యూనిట్ రోజుకు 1.1 మిలియన్ రెడీమేడ్ పిల్లల దుస్తులను ఉత్పత్తి చేయగలదు. ఈ యూనిట్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలను దాదాపుగా ప్రారంభించామని మేనేజింగ్ డైరెక్టర్ సాబు ఎం. జాకబ్ తెలిపారు. అలానే రానున్న రెండు మూడు నెలల్లోనే పూర్తిస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంటామని జాకబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త మార్కెట్లపై దృష్టి పెట్టడానికి కిటెక్స్ నయా వ్యూహం రూపొందిస్తోంది. భారతదేశంలో రిటైల్ స్టోర్లను, ఫ్రాంచైజ్ కార్యకలాపాలను ప్రారంభించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త యూనిట్ చాలాముఖ్యమైన పాత్ర పోషిస్తుందని జాకబ్ తెలిపారు. గత సంవత్సరం వరకు కిటెక్స్‌తన ఉత్పత్తులన్నింటినీ అమెరికాకు ఎగుమతి చేసేది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయా దేశాల మీద సుంకాల మోత మోగిస్తోన్న సంగతి తెలిసిందే. దీని వల్ల కిటెక్స్ కంపెనీ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతులు 92 శాతానికి పడిపోయాయని జాకబ్ తెలిపారు. కిటెక్స్ ఇప్పుడు యూరప్‌లోని వినియోగదారులను ఆకర్షిస్తోంది.

# ఓ వైపు జాతీయ వాదం.. మరో వైపు విభజనవాదం

భారతదేశం ప్రస్తుతం రెండు వ్యతిరేక దిశల్లో పయనిస్తోంది. ఒకవైపు జాతీయవాద భావనలు బలపడుతుండగా, మరోవైపు విభజన శక్తులు కూడా ఊపందుకుంటున్నాయి. ఈ విరుద్ధతలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయి. దేశవ్యాప్తంగా జాతీయవాద భావనలు పటిష్టమవుతున్నాయి. విద్యా సంస్థల్లోనూ ఈ పోకడ స్పష్టంగా కనిపిస్తోంది. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు, ప్రముఖ యూనివర్శిటీల్లో జాతీయ భావనలతో కూడిన సంఘాలు విజయాలు సాధిస్తున్నాయి. ఇది కేవలం విద్యార్థి రాజకీయాలకే పరిమితం కాదు.. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీలు మరియు పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా జాతీయవాద పార్టీలు తమ ఆధిక్యతను నిరూపిస్తున్నాయి. అంతేకాకుండా, ధార్మిక జాగృతి ఒక ఉద్యమ రూపం దాలుస్తోంది. ఆలయ పర్యటనలు పెరుగుతున్నాయి, భక్తుల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందుతోంది. ఈ ధోరణి సమాజంలో ఐక్యతను ప్రోత్సహిస్తుంది, కానీ దీనిని విచ్ఛిన్న శక్తులు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. జాతీయవాదం బలపడటం దేశ ఐక్యతకు బలమిస్తుంది, అయితే ఇది అతివాద రూపాలు దాల్చకుండా చూడాలి. జాతీయవాదం పెరుగుతున్నప్పటికీ, దీనికి విరుద్ధంగా కులం, మతం ఆధారిత విభజనలు కూడా బలపడుతున్నాయి. రాష్ట్ర స్థాయి, జాతీయ ఎన్నికల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం రాజకీయాలకే పరిమితం కాదు.. సామాజిక స్థాయిలో కూడా విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలు చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. గతంలో పెద్ద నగరాలకే పరిమితమైన ఈ సమస్య, ఇప్పుడు గ్రామీణ మరియు చిన్న పట్టణాల్లోనూ వ్యాపిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు డిజిటల్ మాధ్యమాల ద్వారా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నట్లు బయటపడుతోంది. ఈ విభజనలు సమాజ ఐక్యతను బలహీనపరుస్తాయి. ఇవి దీర్ఘకాలిక సవాళ్లను సృష్టిస్తాయి. దేశంలో మత ఆధారిత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ప్రముఖ నగరాల్లో విదేశీ భావనలతో కూడిన నినాదాలు, చిహ్నాలు కనిపిస్తున్నాయి, ఇది దేశీయ ఐక్యతకు హానికరం. కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఇలాంటి చర్యలకు మార్గం సుగమం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఫలితంగా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో ఈ సమస్యలు తీవ్రమవుతున్నాయి. మత సంబంధిత చిహ్నాలు నినాదాలు హింసకు దారితీస్తున్నాయి. స్థానిక సంస్కృతి, పండుగలపై అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా ప్రభుత్వాలు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. ఈ ధోరణి మత సామరస్యాన్ని దెబ్బతీస్తుంది.. సమాజంలో భయాందోళనలను పెంచుతుంది. ఈ విద్వేషాల వెనుక కొన్ని విచ్ఛిన్నకర గ్రూపులు, బయటి ప్రభావాలు ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగు దేశాల్లో రాజకీయ మార్పులు జరిగిన తరహాలో, భారతదేశంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నా యి. చిన్న గ్రూపులు స్థానిక స్థాయిలో ప్రభావం చూపుతూ, జాతీయ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. చారిత్రక ఘటనల సమయంలో కూడా ఇలాంటి నినాదాలు, చర్యలు కనిపిస్తున్నాయి, ఇది ఒక వ్యూహాత్మక ప్యాటర్న్‌ను సూచిస్తుంది. ఈ గ్రూపులు సమాజాన్ని విభజించడం ద్వారా దేశ స్థిరత్వాన్ని దెబ్బతీయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి ప్రభావాలు దీర్ఘకాలంలో దేశ భద్రతకు ముప్పు కలిగిస్తాయి. జాతీయవాదం, విచ్ఛిన్న శక్తుల మధ్య ఈ సంఘర్షణ దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఐక్యతను పటిష్టం చేస్తూ, విభజనలను అరికట్టడం అవసరం. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైంది. ఇది సహజసిద్ధమైన స్థాని క హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించాలనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు సమాధానం ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం. లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్టు మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వాలు, సమాజం, విద్యా సంస్థలు కలిసి ఈ సవాళ్లను ఎదుర్కోవాలి. విచ్ఛిన్నకర శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే సమతుల్యమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదు.. సామాజిక బాధ్యత కూడా..!

# డిజిటల్ బుక్ లో వైసీపీపైనే ఫిర్యాదులు




**గుంటూరు,తెలంగాణ దిశ :** తెలుగుదేశం పార్టీ తమ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ బుక్ తీసుకొచ్చింది. అందులో అన్నీ రాసుకుని వడ్డీతో సహా బాకీ తీర్చేస్తామని మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల సమయంలో పలుమార్లు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ తీసుకొచ్చింది. వైసీపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులను ఇందులో నమోదు చేయాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ లాంచ్ చేయడం తెలిసిందే.ఏపీ మాజీ మంత్రి విడదల రజనీకి వైసీపీ డిజిటల్ బుక్‌లో షాక్ తగిలింది. చిలకలూరిపేటలోని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం నాడు వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా విడదల రజనిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ, '2022 లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ ఆఫీసుతో పాటు, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజినీ దాడి చేయిం చారు. ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాల ని వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశానని' వివరించారు.డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు అనంతరం వచ్చిన టికెట్‌ను చూపించారు. తనకు కనుక జగన్ న్యాయం చేస్తే.. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఈ డిజిటల్ బుక్ యాప్ ద్వారా న్యాయం అందుతుందని నమ్మకం కలుగుతుంద న్నారు రావు సుబ్రహ్మణ్యం. ఇందులో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగు తుందని అందరికీ దీనిపై నమ్మకం కలుగుతుందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.వాస్తవానికి మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలోని తన ఇంటి వద్ద, వైసీపీ నాయకులు, శ్రేణులతో కలిసి వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించడం తెలిసిందే. ఇప్పుడు ఆమె మీద నియోజకవర్గం నుంచి ఫిర్యాదు రావడంతో వైసీపీ శ్రేణులు కంగుతిన్నాయి. దీనిపై వైసీపీ అధిష్టానం ఏం చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠ రేపుతోంది.ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు ఎదుర్కొంటున్న అన్యాయం, వేధింపులు, కక్షలు, తప్పుడు కేసులు వీటికి ఒక సమాధానం, సాక్ష్యం కావాలి అని పార్టీ అధినేత వైఎస్ జగన్ జూఖీఅఖ డిజిటల్ బుక్ ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ ద్వారా దొరుకుతుందన్నారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా, అభయం అని పేర్కొన్నారు.

## రాహుల్ హెగ్డే నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ కలకలం

జూబ్లీహిల్స్: హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే తన పేరు మీద సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ ను సృష్టించి డబ్బులు వసూలు చేసేందుకు , ఇతర సైబర్ నేరాలకు పాల్పడేందుకు గుర్తించిన డీసీపీ రాహుల్ హెగ్డే స్పందించారు. ఈ సందర్భంగా రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. తన ఫోటో, పేరుతో నకిలీ ఫేస్ బుక్ ఐడి సృష్టించి ఆఫీసర్లు , సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే వారి ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపిస్తున్నారని ,వారు యాక్సెప్ట్ చేయగానే, డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. తన ఒరిజినల్ ఫేస్ బుక్ అకౌంట్ ద్వారా అందరినీ అలర్ట్ చేశారు. తన పేరుతో ఎవరు డబ్బులు అడిగినా ఇవ్వవద్దని సూచించారు. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కోరారు. దీనిపై కేసు నమోదు నమోదు చేసి సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# పేర్ని నానికి నో ఆప్షన్..

**విజయవాడ,తెలంగాణ దిశ :**మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో జగన్ తిరిగి తన నిర్ణయం మార్చుకున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నాని ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పేర్నినాని పోటీ చేయాలని జగన్ ఆదేశించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నానికి బదులు ఆయన కుమారుడు పేర్నిసాయి కృష్ణమూర్తి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2029 ఎన్నికల్లో పేర్ని నానిని పోటీ చేయాలని ఇటీవల పేర్నినానికి గట్టిగా జగన్ చెప్పినట్లు తెలిసింది. పేర్నినాని కొంత తటపటాయించినా వచ్చే ఎన్నికలు కీలకమని, ఈసారి మాత్రం మీరే పోటీ చేయాలంటూ పేర్ని నానిని ఉద్దేశించి కొంత గట్టిగానే చెప్పినట్లు సమాచారం. దీంతో అందుకు పేర్ని నాని కూడా అంగీకరించినట్లు తెలిసింది. పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండేవారు. ఆయన తదనంతరం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న పేర్ని నాని కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మచిలీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన



పేర్ని నాని విజయం సాధించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జగన్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి జగన్ వెంటే ఉన్నారు. పేర్ని నాని 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర చేతిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో తిరిగి పేర్ని నాని వైసీపీ నుంచి గెలిచారు. కొల్లు రవీంద్రను ఓడించారు. తర్వాత పేర్ని నాని జగన్ మంత్రివర్గంలో సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు పేర్నినాని మంచి వాగ్దాటి ఉన్న నేతగా పార్టీలో పేరుపొందారు. కాపు సామాజికవర్గానికి చెందిన పేర్ని నాని తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చారంటారు. ఆయన తన మాటలతో 2024లో తన కుమారుడు మచిలీపట్నంలో ఓటమి పాలయిన తర్వాత రాష్ట్రంలోనూ వైసీపీ అధికారం కోల్పోయిన పిదప పార్టీకి మౌత్ పీస్ గా తయారయ్యారు. అంశం ఏదైనా పేర్ని నాని మాట్లాడే మాటల్లో ఖచ్చితత్వం ఉంటుందని అంటారు.

ఆయన తన వాగ్దాటితో అధికార పక్షంపై విరుచుకుపడతారు. ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనా, చంద్రబాబుపైనా విమర్శలు చేస్తూ పార్టీ క్యాడర్ లో పేరు తెచ్చుకున్నారు. అందుకే జగన్ వచ్చే ఎన్నికల్లో తనకు అండగా ఉండేదుకు పోటీ చేయాల్సిందేనని ఖచ్చితంగా చెప్పడంతో పేర్ని నాని కూడా అందుకు అంగీకరించినట్లు చెబుతున్నారు. సో.. వచ్చే ఎన్నికల్లో పేర్ని నాని పోటీ చేయడం కోసమే యాక్టివ్ అయ్యారని చెబుతున్నారు.

## ఉపాధ్యాయుడి కోసం గ్రామస్తుల నిరసన

ఏన్కూర్ : ఉపాధ్యాయుడి కోసం గ్రామస్తులు నిరసనకు దిగారు. తిమ్మరావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న చంద్రశేఖర్ అనే ఉపాధ్యాయుడుని డిప్యూటేషన్ పై కొత్త మేడేపల్లికి బదిలీ అయ్యారు. అయితే ఈ డిప్యూటేషన్ ను నిరసిస్తూ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం పాఠశాల ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. సుమారు 60 మంది పిల్లలు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా ఒక ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పద్ధతిపై బదిలీ చేయడాన్ని నిరసిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. చంద్రశేఖర్ వల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని గుర్తు చేశారు. తక్షణమే డిప్యూటేషన్ పై వెళ్లిన చంద్రశేఖర్ ను తిరిగి రప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఎంఈఓ వాసవి దేవి చర్యలు తీసుకుంటారా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# విదేశీ సంస్థల పెత్తనంలో మన బ్యాంకులు!



భారతీయ బ్యాంకుల యాజమాన్యంలో ప్రవాసులకు వాటా ఉండవచ్చు. ఐతే ఆ వాటా 15 శాతానికి మించకుండా ఉండాలని రిజర్వు బ్యాంక్ పరిమితి విధించింది. ఈ పరిమితిని ఆ యా సందర్భాన్ని బట్టి పెంచే అవకాశం ఉంది. ఏదేమైనా చట్టం ప్రకారం ఈ 15 శాతం పరిమితి అనేది ఇప్పటికీ కొనసాగుతోంది. ఐనప్పటికీ, 2018లో కెనడాకు చెందిన ఫెయిర్ ఫాక్స్ అనే కంపెనీ, (ఇది మారిషస్ నుంచి కార్యకలాపాలు నడుపుతోంది) కేరళ లోని కేథలిక్ సిరియన్ బ్యాంక్ వాటాలలో 51 శాతాన్ని కొనుగోలు చేయడానికి అనుమతించారు. కేంద్ర ప్రభుత్వం గాని, రిజర్వు బ్యాంక్ గాని 15 శాతం పరిమితిని ఇలా 2018లో ఉల్లంఘించవలసిన అగత్యం ఏమిటో వివరించనేలేదు. అంతకు మునుపు, 1994లో (నయా ఉదారవాద విధానాల తొలి దినాల్లో) ఎస్‌ఎస్ చౌవాలా గ్రూపు సంస్థ (ఇది థారులాండ్ నుండి నడుస్తోంది) ఇదే బ్యాంకులో 34 శాతం వాటాలను కొనుగోలు చేస్తానని ముందుకొచ్చినప్పుడు ఆ అభ్యర్థనను అప్పటి ప్రభుత్వం తిరస్కరించింది. అలా తిరస్కరించడం సరైనది. కాని ఆ తర్వాత 2018లో ఎందుకు అనుమతించారో ఇప్పటికీ వివరణ లేదు. ఇప్పుడు ఐడిబిఐ బ్యాంక్ (ఇండిస్టియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)ను ఒక విదేశీ ప్రైవేటు సంస్థకు అమ్మడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఐడిబిఐ బ్యాంక్ ప్రభుత్వ రంగ సంస్థగా ప్రత్యేకంగా పరిగణించబడకపోయి నప్పటికీ, దానిలోని మెజారిటీ వాటాదారుడిగా ప్రభుత్వ యాజమాన్యం కింద నడుస్తున్న ఎల్‌ఐసి సంస్థ 2019 నుంచీ ఉంది.

అందుచేత ఈ విషయమై ఎన్ని అభ్యంతరాలు వెలువడుతున్నప్పటికీ, విదేశీ సంస్థలు మన దేశీయ బ్యాంకుల మీద పెత్తనం పొందడానికి అనుమతించేందుకు ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా మొగ్గు చూపుతోంది. ఎందుకు ఈ విధంగా జరుగుతోందన్న విషయాన్ని ఇంతవరకూ వివరించే ప్రయత్నం ప్రభుత్వం గాని రిజర్వు బ్యాంక్ గాని చేయలేదు. సాధారణంగా ఇటువంటి ప్రధాన, విధానపరమైన మార్పులు చేపట్టినప్పుడు 'విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం కోసం' అంటూ సాకులు చెప్తారు. కాని ఈ సారి అటువంటిది కూడా లేదు. ఐతే, అటువంటి సాకు ఈ విషయంలో నిలబడదు. విదేశీ సంస్థలు మన బ్యాంకుల వాటాలను కొనుగోలు చేస్తే వచ్చే మొత్తమే చాలా తక్కువ. కేథలిక్ సిరియన్ బ్యాంక్‌లో 51 శాతం వాటాలను కొనుగోలు చేసిన ఫెయిర్ ఫాక్స్ సంస్థ చెల్లించినది కేవలం రూ.1200 కోట్లు మాత్రమే. పైగా, జూన్ 2024లో తమ వాటాల్లో కేవలం 9.72 శాతం వాటాలను అమ్మి రూ.592 కోట్లు, అంటే తాము చెల్లించిన దాంట్లో దాదాపు సగం, తిరిగి పొందారు. మన బ్యాంకుల యాజమాన్యం విదేశీ కంపెనీల చేతుల్లో ఉంటే అప్పుడు మన దేశంలోకి పెట్టుబడులు రావడానికి అనువైన వాతావరణం ఏర్పడుతుంది అన్న వాదన కూడా పూర్తిగా తప్పుడు వాదనే. గతంలో విదేశీ వాటాలు 15 శాతానికి మించకూడదన్న నిబంధనను రిజర్వు బ్యాంక్ ఖచ్చితంగా పాటించినప్పుడు కూడా విదేశీ పెట్టుబడులు బాగానే వచ్చాయి. ఇప్పుడు విదేశీ పెట్టుబడులు రావడం తగ్గిపోయి, వెనక్కి వెళ్ళిపోవడం పెరుగుతోందంటే అందుకు వేరే కారణాలు ఉన్నాయి (ఉదాహరణకు ట్రంప్ సుంకాల పెంపు). కొన్ని బ్యాంకులను విదేశీ సంస్థలకు అమ్మేసినంత మాత్రాను విదేశీ పెట్టుబడులు వెనక్కి పోతున్న ధోరణిని ఆపడం కూడా సాధ్యం కాదు. విదేశీ సంస్థల పెత్తనం కిందికి మన దేశీయ బ్యాంకులను అనుమతించే ప్రక్రియ ఎందుకిలా గోప్యంగా ముందుకు సాగుతోంది అందునా అటువంటి ప్రక్రియ వలన మన దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత వినాశకర ఫలితాలను చవి చూడవలసి వస్తుందని గుర్తించిన తర్వాత కూడా ఎందుకిలా జరుగుతోంది (మన బ్యాంకులలో విదేశీ సంస్థల వాటాలు 15 శాతానికి మించకూడదన్న నిబంధనను తొలుత రూపొందించి అమలు చేసినది ఇందుకే కదా)! బ్యాంకుల యాజమాన్యం విదేశీ సంస్థల చేతుల్లోకి పోతే జరిగే హాని గురించి ఉన్నదానికన్నా ఎక్కువ చేసి చెప్తున్నారన్న వాదన ఉంది. భారతీయ బ్యాంకులు విదేశాల్లో ఆస్తులను కొనుగోలు చేయడం గురించి రిజర్వు బ్యాంక్ కొన్ని నిబంధనలను రూపొందించింది. ఆ నిబంధనలు మన బ్యాంకులకు కొన్ని పరిమితులు విధించాయి. ఆ పరిమితులకు లోబడి వ్యవహరించినంత కాలం మన బ్యాంకుల యాజమాన్యం ఎవరి చేతుల్లో ఉందన్నది అంత ప్రధానం కాదు.

ఈ వాదనను ఒకవేళ అంగీకరించినా, అసలు మన భారతీయ బ్యాంకులను విదేశీ సంస్థకు ఎందుకు అప్పజెప్పాలన్న ప్రశ్నకు అది సమాధానం చెప్పదు. విదేశీ సంస్థల చేతుల్లో ఉంటే మన బ్యాంకుల నిర్వహణ బాగా మెరుగు పడుతుందన్న వాదన సైతం చెల్లదు. నిజానికి మన బ్యాంకులు విదేశీ సంస్థల చేతుల్లోకి పోతే అప్పుడు ఇక్కడ చిన్న స్థాయి రుణాలను పొందేవారికి ఆ బ్యాంక్ అందుబాటులో ఉండదు. నిజానికి బ్యాంకులు రుణాలు ఇచ్చేటప్పుడు వారికే ప్రాధాన్యతనివ్వాలి. కాని విదేశీ సంస్థల చేతుల్లో ఉన్నప్పుడు ఆ విధంగా జరగదు. పైగా అత్యున్నత స్థాయి అధికారుల జీతాలు మాత్రం బ్రహ్మాండంగా పెరుగుతాయి. కేథలిక్ సిరియన్ బ్యాంక్ అనుభవం ఇదే.

అంతే కాదు, ఒకసారి మన బ్యాంకుల మీద పెత్తనం విదేశీ కంపెనీల చేతుల్లోకి పోయిన తర్వాత వాళ్ళు విదేశీ ఆస్తుల కొనుగోలు విషయంలో ఉన్న ప్రస్తుత నిబంధనలను, పరిమితులను ఎత్తివేయాలని మన ప్రభుత్వం మీద వత్తిడి పెంచుతారు. ఆ పరిమితులను ఎత్తివేస్తే అప్పుడు ఈ బ్యాంకులు విదేశీ స్పెక్యులేటివ్ వ్యాపారాల్లో పెట్టుబడులను ఎక్కువగా పెట్టేందుకు అవకాశం కలుగుతుంది. ఎక్కువ లాభాలు వచ్చేటప్పుడు స్పెక్యులేటివ్ పెట్టుబడులైతే మాత్రం ఏమిటి నష్టం అని ప్రశ్నించవచ్చు. స్పెక్యులేషన్ అంటేనే ఒక తరహా జూదం. అందులో లాభాలు వస్తున్నప్పుడు బాగానే ఉంటుంది. ఐతే, ఆ లాభాల్లో ఒక్క పైసా కూడా డిపాజిట్‌దారుల ఖాతాల్లో పడదు. అంతా యజమానులకే పోతుంది. ఒకవేళ ఆ స్పెక్యులేషన్‌లో నష్టం వస్తే మాత్రం అప్పుడు బ్యాంకులు దివాలా తీసే ప్రమాదాన్ని కూడా ఎదుర్కోవలసి వస్తుంది. అప్పుడు డిపాజిటర్లు తమ కష్టార్జితాన్నంతటినీ పోగొట్టుకునే దుస్థితి వస్తుంది. అందుచేత చాలా పెద్ద సంఖ్యలో ఉండే డిపాజిటర్ల ప్రయోజనాల దృష్ట్యా చూసినప్పుడు ఈ స్పెక్యులేటివ్ పెట్టుబడులకు దిగడం అనేది చాలా హానికరం. అందువలన భారతీయ డిపాజిటర్లకు లాభాలు ఏవీ రావు సరికదా తమ సమస్తాన్నీ కోల్పోయే ప్రమాదం ఉంది.

ఇదేదో పనీ పాటు లేనివాడెవడో ఊహించి చెప్తున్న విషయం కాదు. అమెరికాలో ''హౌసింగ్ బుడగ'' 2008లో పేలిపోయినప్పుడు ఆ బుడగ పెరుగుతున్న కాలంలో రుణాలు ఇచ్చిన సంపన్న పెట్టుబడిదారీ దేశాలలోని ప్రధాన బ్యాంకులన్నీ దెబ్బ తిన్నాయి. ఆ రుణాలన్నీ "పనికి మాలిన వ్యర్థ ఆస్తులు"గా ఆ బ్యాంకులకు మిగిలిపోయాయి. అప్పుడు ప్రభుత్వాలు బ్యాంకులకు భారీగా 'బెయిల్ ఔట్" ప్యాకేజీలు ప్రకటించవలసి వచ్చింది. ఆ బెయిల్ అవుట్ల కారణంగా డిపాజిటర్లు గణనీయంగా నష్టపోయారు. ఆ హౌసింగ్ బుడగ పేలుడు తాకిడి తగలకుండా తప్పించుకున్న ఒక ప్రధాన దేశం మనదే. ఎందుకంటే అప్పటికి మన భారతీయ బ్యాంకులలో విదేశీ ఆస్తుల వాటా నామమాత్రమే. దాని వలన "వ్యర్థ ఆస్తుల" వాటా కూడా చాలా తక్కువగానే ఉండింది. ప్రైవేటు రంగంలోని ఐసిఐసిఐ బ్యాంక్ మాత్రమే కాస్త గణనీయమైన మోతాదులో ఆ "వ్యర్థ ఆస్తులను" మూటగట్టుకుంది తప్ప ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ దాదాపు ఏ నష్టమూ చవిచూడకుండా బైటపడ్డాయి.

ఇప్పుడు మన బ్యాంకుమీద పెత్తనాన్ని విదేశీ సంస్థల చేతుల్లో పెడితే అప్పుడు మన ఆర్థిక వ్యవస్థకు 2008 నాడు ఉన్న బలం ఇంకెతంమాత్రమూ ఉండదు. బ్యాంకుల మీద విదేశీ పెత్తనాన్ని అనుమతించాలన్న వత్తిడి మనకు నయా ఉదారవాదం వైపు నుండి వస్తోంది. పెట్టుబడుల మీద ఏ విధమైన ఆంక్షలనూ నయా ఉదారవాదం అంగీకరించదు. ముఖ్యంగా ప్రభుత్వాలు ఆంక్షలు పెట్టడాన్ని అది ఒప్పుకోదు. మరీ ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు పెట్టే ఆంక్షలను అది సుతరామూ అంగీకరించదు. అందుకే ప్రస్తుతం ఉన్న 15 శాతం పరిమితినీ తొలగించాలని వత్తిడి చేస్తుంది. అంతేగాక, భారత ఆర్థిక వ్యవస్థ మీద తన పట్టు పెరగాలంటే భారతీయ బ్యాంకుల మీద పెత్తనం సాధించడం సామ్రాజ్యవాదానికి కీలకమైన అంశంగా ఉంటుంది (నయా ఉదారవాదం అంటేనే సామ్రాజ్యవాదపు వ్యూహం అని మనం గ్రహించాలి). విదేశీ యజమానికి విదేశీ ప్రభుత్వం నుండి పూర్తి దన్ను లభిస్తుంది. అదే మాదిరి దన్ను భారతీయ యజమానికి మన ప్రభుత్వం నుండి అభించదు.

ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో (1990 దశకానికి ముందు కాలంలో) భారతీయ ఆర్థిక రంగంలో చేపట్టిన పురోగామి చర్యలన్నింటినీ ఇప్పటికే గణనీయంగా నయా ఉదారవాదం తిరుగుముఖం పట్టించింది. ఉదాహరణకు: ప్రాధాన్యతా రంగ రుణాలకు సంబంధించి పాటించవలసిన ప్రమాణాలు నేటికీ కొనసాగుతున్నా, అసలు ప్రాధాన్యతా రంగం అంటే ఏమిటన్న నిర్వచనాన్నే మార్చివేశారు. అంతకు ముందు రైతులు, చిన్న ఉత్పత్తిదారులు, చిన్న వ్యాపారులు, బలహీన వర్గాల వారు ప్రాధాన్యతారంగంగా పరిగణించబడ్డారు. ఇప్పుడు అటవంటి తరగతుల ప్రజలకు బ్యాంకుల నుండి రుణాలు లభించడం దాదాపు అసాధ్యం అయ్యే విధంగా విధానాలను మార్చివేశారు. ఇటీవల ఐద్వా చేసిన అధ్యయనం ప్రకారం, ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలకు, మైక్రో ఫైనాన్స్ కంపెనీలకు బ్యాంకులు 10 శాతం కన్నా తక్కువ వడ్డీకే రుణాలనిస్తున్నాయి. ఆ ఫైనాన్స్ కంపెనీలు పేద మహిళలకు 26 శాతం వడ్డీకి రుణాలను ఇస్తున్నాయి. బ్రిటిష్ వాడి కాలంలో గ్రామాల్లో వడ్డీ వ్యాపారి పేదలను ఏ విధంగా కొల్లగొట్టేవాడో, అదే మాదిరిగా ఇప్పుడు జరుగుతోంది. అంతే కాదు, ఈ ఫైనాన్స్ సంస్థలకు బ్యాంకులు ఇచ్చే రుణాలను ప్రాధాన్యతా రంగ రుణాలుగా పరిగణిస్తున్నారు! గతంలో బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ప్రకటించిన లక్ష్యాలలో వ్యవసాయానికి, చిన్న వ్యాపారులకు, చిన్న పరిశ్రమలకు తేలికగా, మధ్య దళారీలు లేకుండా, రుణాలను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యం ఒకటిగా ఉంది. ఇప్పుడా లక్ష్యమే దెబ్బ తినిపోయింది.

మరోపక్క బ్యాంకింగ్ రంగం యావత్తూ, ప్రభుత్వ రంగ బ్యాంకులతో సహా బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేసే పనిలో మునిగిపోయింది. ఆ బడా పెట్టుబడిదారులు బ్యాంక్ రుణాలను అత్యధికంగా కాజేయడం, వాటిని తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టడం వంటివి చేయకుండా వారి ఆటలు కట్టించడం కోసం గతంలో బ్యాంకులను జాతీయం చేశారు (ఇప్పుడు ప్రభుత్వ రంగ బ్యాంకులలో ప్రభుత్వ వాటా క్రమంగా తగ్గిపోతోందనుకోండి.). ఏదేమైనా మళ్ళీ పూర్వ కాలంలో మాదిరిగా గుత్త పెట్టుబడిదారీ సంస్థలు, బ్యాంకులతో కుమ్మక్కై (వాస్తవానికి ఒక్కో గుత్త సంస్థకూ ఒక్కో బ్యాంక్ ఉంది) కొల్లగొట్టే పరిస్థితి ఏర్పడింది. బ్యాంక్ రుణాల పంపిణీ మీద సామాజిక నియంత్రణ క్రమంగా లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు దీనికి తోడు బ్యాంకుల యాజమాన్యమే విదేశీ సంస్థల చేతుల్లోకి పోయిందనుకోండి. అప్పుడు పేదలు, మధ్య తరగతి బ్యాంక్ రుణాలకు మరింత దూరం అవుతారు. బడా పెట్టుబడిదారులు బ్యాంక్ రుణాలను కాజేసి మరింత బలుస్తారు. బ్యాంకులలో దాచుకున్న ధనం మరింతగా స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు మళ్ళించబడుతుంది. దేశాన్ని పాలించేది ఫాసిస్టు తరహా శక్తులైనప్పుడు వారి నుండి ఇంతకన్నా ఏం ఆశించగలం ఈ ప్రయత్నాలను గట్టిగా ప్రతిఘటించడమే మన ముందున్న కర్తవ్యం.

# సినిమాలపై 100 శాతం టారిఫ్




న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరగని అన్ని సినిమాలపై 100% టారిఫ్‌లు విధించనున్నట్టు ప్రకటించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫార మ్‌లో ఈ ప్రకటన చేస్తూ, "మా సినిమా బిజినెస్‌ను ఇతర దేశాలు చిన్నపిల్లల చేతిలో చాక్లెట్‌ను దొంగిలించినట్లుగా తీసుకున్నాయని" విమర్శించారు. మే నెలలో మొదటిసారిగా ఈ ఆలోచనను ముందుగా ప్రస్తావించిన ట్రంప్, ఇప్పుడు దీన్ని అమలు చేస్తామని ధృవీకరించారు. ట్రంప్ తన పోస్ట్‌లో, "అమెరికా సినిమా పరిశ్రమ మరణిస్తోంది. ఇతర దేశాలు మా ఫిల్మ్‌మేకర్లు, స్టూడియోలను ట్యాక్స్ ఇన్సెంటివ్స్‌తో ఆకర్షిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న అన్ని సినిమాలపై 100% టారిఫ్ విధిస్తాను" అని పేర్కొన్నారు. మేలో మొదటిసారిగా ఈ ఆలోచనను ప్రస్తావించినప్పటికీ, ఇప్పుడు దీన్ని "నేషనల్ సెక్యూరిటీ థ్రెట్"గా పేర్కొని అమలు చేస్తామని చెప్పారు. మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వాయిట్ వంటి హాలీవుడ్ స్టార్లను "స్పెషల్ అంబాసిడర్లు"గా నియమించి, పరిశ్రమను "బిగ్గర్, బెటర్, స్ట్రాంగర్" చేస్తామని హామీ ఇచ్చారు. టారిఫ్‌లు వస్తువులపై మాత్రమే వర్తిస్తాయి, సర్వీసెస్‌పై కాదని ట్రంప్ నిర్ణయం కోర్టుల్లో నిలబడదని కొంత మంది అంటున్నారు. విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం అవకాశం ఉంది. యూఎస్ మార్కెట్ భారతీయ సినిమాలకు ముఖ్యమైన ఓవర్సీస్ ఆదాయ మూలం. సంవత్సరానికి సుమారు 100 మిలియన్ డాలర్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ టారిఫ్‌లు అమలైతే, యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమా రైట్స్ కొనుగోలు చేయడానికి వెనుకాడతారు. ట్రంప్ ప్రకటన ప్రకారం, యూఎస్ బయట తయారైన అన్ని సినిమాలపై 100 శాతం టారిఫ్ విధిస్తారు. ఉదాహరణకు, ఒక భారతీయ సినిమా యూఎస్ డిస్ట్రిబ్యూటర్ రైట్స్‌ను 1 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తే, అదనంగా 1 మిలియన్ డాలర్ల టారిఫ్ చెల్లించాలి. మొత్తం ఖర్చు 2మిలియన్ డాలర్లు అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లకు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది, ఫలితంగా టికెట్ ధరలు పెరిగి, ప్రేక్షకులు తగ్గవచ్చు.

భారతీయ సినిమాలు యూఎస్‌లో ప్రవాసులు మార్కెట్‌పై ఆధారపడతాయి. ఈమార్కెట్‌లో హిందీ సినిమాలు 40–60% ఓవర్సీస్ ఆదాయం, సౌత్ ఇండియన్ సినిమాలు 12–70% ఆదాయం పొందుతాయి.గత 10సంవత్సరాల్లో భారతీయ సినిమాలు యూఎస్ బాక్సాఫీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాయి. ఎఓఆఎ డేటా ప్రకారం, టాప్ 10 సినిమాలు మొత్తం 100 మిలియన్ డాలర్లకు పైగా సంపాదించాయి. ఈ టారిఫ్‌లు అమలైతే, ఇలాంటి హిట్‌లు దూరమవుతాయి. టారిఫ్‌లు అమలైతే, డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమాలు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవచ్చని అంటున్నారు.

# ఐఏఎస్ ల పై మంత్రుల గుర్రు..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** అంతా మేమే.అమాత్యులైనంత మాత్రాన వాళ్లు చెప్తే వినాలా..వాళ్లకు ఏం తెలుసు. మా డైరెక్షన్స్ ప్రకారమే వాళ్లు నడుచుకోవాలి. ఇది తెలంగాణలోని కొందరు ఐఏఎస్, ఐపీఎస్ ల తీరు అంటూ..సెక్రటేరియట్ లో గుసగుసలు మొదలయ్యాయి. మంత్రుల ఆదేశాలను బ్యూరోక్రాట్స్ పిచ్చ లైట్ తీసుకుంటున్నారట. పైగా మీకేం తెలుసు అన్నట్లుగా నేరుగా మంత్రులతోనే మాట్లాడుతున్నారట. మంత్రులకే సలహాల మాదిరిగా క్లాసులు పీకుతున్నారట కొందరు అధికారులు. మంత్రి అంటే. సీఎం తర్వాత ప్రభుత్వంలో కీలక ర్యాంకున్న నేత. రెండు మూడు శాఖలు మంత్రి పరిధిలోనే ఉంటాయి. మంత్రులుగా వాళ్లకు కొత్త అయినా, పాత వాళ్లు అయినా ఆయా శాఖలకు వారే బాసులు. వారి నిర్ణయాలను అమలు చేయాల్సిన బాధ్యత బ్యూరోక్రాట్స్ ది. ఓఎస్డీలు, పీఎస్‌లు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ..అమాత్యుల ఆర్డర్స్ ప్రకారం నడుచుకోవాల్సిందే. ఎక్కడైనా ఇదే జరుగుతుంటుంది.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమంది ఐఏఎస్ అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారట. అసలు మంత్రులకు ఏమీ తెలియదు.. వాళ్లు చెప్పినట్లు తాము పని చేసేది ఏంటన్నట్లు బిహేవ్ చేస్తున్నారట. ఒకవేళ ఫస్ట్ టైమ్ మినిస్టర్స్‌గా ఉన్నవాళ్లకు కొన్ని విషయాలు తెలియకపోయినా..అమాత్యులకు బ్యూరోక్రాట్స్ సలహాలు, సూచనలు ఇవ్వడం కామన్. వారికి అర్థమయ్యేలా ఎక్స్‌ప్లెయిన్ చేయాల్సిన బాధ్యత కూడా సెక్రటరీలదే.కానీ ఈ మధ్య కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కం మంత్రికి చేదు అనుభవం ఎదురైందట. మంత్రి ఫోన్ చేసిన సందర్భంలో ఓ సీనియర్ ఐఏఎస్ ఫోన్‌లో మాట్లాడిన తీరు ఆ మంత్రి పేషీలో హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి అనేహోదాను గౌరవించకుండా, ఆ ఐఏఎస్ ఇష్టానుసారంగా మాట్లాడటంతో మంత్రి ఇబ్బంది పడ్డారని..ఆ సమయంలో అక్కడే ఉన్న కాంగ్రెస్ నేతలు చర్చించుకుంటున్నారు. ప్రజా సమస్యే కదాని అందరి ముందు స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటమే ఆ అమాత్యుని పరువు పోయేలా చేసిందనే టాక్ నడుస్తోంది.ఓ కొత్త మంత్రి శాఖకు చెందిన ఫైల్స్ ఆ శాఖ సెక్రటరీ దగ్గర చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలని చెప్పేందుకు సంబంధిత సెక్రటరీకి మంత్రి ఫోన్ చేశారు. సెక్రటరీ గారు..వెంటనే ఆ ఫైల్స్ క్లియర్ చేసి పంపండి ప్లీజ్ అని గౌరవంగానే కోరారట ఆ మంత్రి గారు. కానీ సెక్రటరీ మాత్రం మంత్రి అనే కనీస మర్యాద కూడా ఇవ్వకుండా ఎడపెడా వాగేశారట. ఏంటీ..మీరు ఎప్పుడు పడితే అప్పుడే ఫోన్ చేస్తారా? ఇలా పదే పదే ఫోన్ చేస్తే ఎలా? నేను పని చేసుకోవద్దా? ఎప్పుడు ఏ ఫైల్ క్లియర్ చేయాలో మాకు తెలుసు అంటూ నోరుపారేసుకున్నారట సదరు అధికారి.కానీ మంత్రి మాత్రం తన సహజ ధోరణిలో సరే సార్. కాస్త త్వరగా క్లియర్ చేయండి అంటూ రిక్వెస్ట్ చేసి ఫోన్ పెట్టేశారట. అయితే ఈ ఫోన్ సంభాషణ సమయంలో ఆ మంత్రి ఫోన్ స్పీకర్ ఆన్ చేసి ఉండటం ఫలితంగా తన అనుచరుల దగ్గర ఆయన ఇబ్బంది పడాల్సి వచ్చిందని చర్చ జరుగుతోంది. పలువురు ఐఏఎస్‌లు ఇలానే దురుసుగా వ్యవహరిస్తూ..మంత్రులకు ఇబ్బందికరంగా మారుతున్నారట.ఇక ఇంకో సీనియర్ మంత్రి సూచించినా, ఆదేశించినా ఆయన శాఖలో పనిచేసే సీనియర్ ఐఏఎస్ అధికారి కూడా ఫైళ్లనూ.. పనులనూ పెడ చెవిన పెడుతున్నారట. ఆ మంత్రి ఇచ్చిన మౌఖిక ఆదేశాలను అసలే పట్టించుకోవడం లేదట. చివరకు తన దగ్గరకు వచ్చే ఫైల్స్‌ను పరిశీలించాలని ఎండార్స్ చేసి పంపినా పక్కన పడేస్తున్నారట సదరు అధికారి. అంతేకాదు మంత్రి చెప్పిన ఫైల్‌కు వీలైనన్నికొర్రీలుపెడుతూ అటూ ఇటూ తిప్పుతున్నారన్న చర్చ సాగుతోంది.గతంలో అనేక ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసినా..ఇలాంటి అధికారిని మాత్రం చూడలేదని గొణుక్కుంటున్నా రట సదరు అమాత్యులు. ఇక ఓ మహిళా మంత్రికి కూడా ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతున్నాయట. ఆ మంత్రి ఇచ్చిన ఆదేశాలను మహిళా సాధికారత కోసం పనిచేసే ఓ ఐఏఎస్ అధికారిణి ఏ మాత్రం పట్టించుకోవడం లేదట. దీంతో సదరు మహిళా మంత్రి ఆ ఐఏఎస్ అధికారిణికి పనులు చెప్పాలంటేనే ఆలోచిస్తున్నారట. ఇలా ముగ్గురు మంత్రులే కాదు..పలువురు మినిస్టర్లు కూడా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారట. తమ శాఖల ఉన్నతాధికారుల తీరును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.

# కాంగ్రెస్ లో మదర్ డెయిరీ మంటలు!

**నల్గొండ,తెలంగాణ దిశ :** మదర్ డైరీలో మూడు డైరెక్టర్ల స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీలో అగ్గి రాజేశాయి. మూడు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉన్నప్పుడు? బీఆర్ఎస్‌తో లోపాయికారీ ఒప్పదం ఎందుకని ప్రశ్నిస్తున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్. రెండు కాంగ్రెస్, ఒకటి బీఆర్ఎస్ గెలుచుకునేలా ఒప్పందం కుదిరిందని, దీని వెనక ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, యాదాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి ఉన్నారంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే.ఏ ఒక్క స్దానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయినా? ఆలేరు ఎమ్మెల్యే నైతిక భాధ్యత వహించి.. తన పదవికి రాజీనామా చేస్తారాఅని ప్రశ్నిస్తున్నారు తుంగతుర్తి శాసనసభ్యుడు. ఆలేరు నియోజకవర్గంలోనే? మదర్ డైరీ డైరక్టర్లను ఎన్నుకునే ఓటర్లు ఎక్కువగాఉన్నారని, అందుకే కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యదే బాధ్యతఅన్నది ఆయన వాదన. ఆలేరు నియోజకవర్గానికే చెందిన డీసీసీఅధ్యక్షుడు సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్‌లు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీని బొందపెట్టే పనులు చేస్తున్నారంటూ.. తీవ్ర పదజాలంతో సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు సామేల్.. ఓ వైపు బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు చేసేందుకు సీయం రేవంత్ రెడ్డి రాజీలేని పోరాటం చేస్తుంటే? కొందరు నేతలు మాత్రం ఇలాంటి వంకరపనులు చేస్తున్నారని ఫైర్ అయ్యారు మందుల.నకిరేకల్ నియోజకవర్గంలోని ఒక డైరక్టర్ స్దానానికి జరిగే ఎన్నికకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఒకరికి, ఎమ్మెల్యే వేముల వీరేశంమరో అభ్యర్థికి తమ మద్దతు ప్రకటించగా.. ఇక తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన రెండు డైరక్టర్ స్దానాలకు కాంగ్రెస్ అభ్యర్దులు బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కోసం ఆలేరు కాంగ్రెస్ నేతలు కలిసి కట్టుగా పనిచేస్తున్నారంటూ తప్పు పడుతున్నారు తుంగతుర్తి ఎమ్మెల్యే.అది కూడా తనకు సమాచారం లేకుండా, ప్రమేయం లేకుండా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కాంగ్రెస్ నేతలు వ్యూహాత్మకంగా వ్యవహరించడం వెనక మర్మం ఏంటన్నది ఆయన క్వశ్చన్.ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్‌కు వేరే నియోకవర్గాల్లో కూడా ఇలాగే జోక్యం చేసుకునే దమ్ముందా అన్నది ఆయన క్వశ్చన్. కొంత కాలంగా అధికార నేతల మధ్య జరుగుతున్న అధిపత్య పోరుకు దీన్ని పరాకాష్టగా చెప్పుకుంటున్నారు హస్తం పార్టీ నేతలు.అయితే? మొత్తం ఈ ఎపిసోడ్‌లో పలికింది మందుల సామేల్ ఐనా.. పలికించింది మాత్రం మరో సీనియర్ నేత అనేవాళ్ళు కూడా ఉన్నారు.

# అండమాన్ లో భారీగా చమురు నిల్వలు




న్యూఢిల్లీ: భారతదేశ ఇంధన రంగానికి ఒక భారీ శుభవార్తను కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ ప్రకటించారు. అండమాన్ బేసిన్‌లో భారీ మొత్తంలో సహజ వాయువు నిక్షేపాలను కనుగొన్నట్లు తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ సముద్రంలో శక్తి అవకాశాల మహాసముద్రం తెరుచుకుందని కేంద్రమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా అండమాన్ సముద్రంలో ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో ఈ సహజ వాయువు నిల్వలు ఉన్నట్లు తేలిందని హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.అండమాన్ దీవుల తూర్పు తీరం నుంచి 9.20 నాటికల్ మైళ్లు, 17 కిలోమీటర్ల దూరంలో.. 295 మీటర్ల నీటి లోతులో తవ్విన శ్రీ విజయపురం 2 బావిలో ఈ సహజ వాయువు నిక్షేపాలు ఉన్నట్లు హర్దీప్ సింగ్ పూరీ తెలిపారు. ప్రాథమికంగా నిర్వహించిన పరీక్షల్లో గ్యాస్ ఉనికి బయటికి వచ్చిందని పేర్కొన్నారు. పరీక్షల్లో సేకరించిన నమూనాలను నౌక ద్వారా కాకినాడకు తీసుకువచ్చి పరీక్షించగా.. అందులో 87 శాతం మీథేన్ ఉన్నట్లు తేలిందని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రాంతం మయన్మార్ నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్న ఇంధన సంపదకు కేంద్రంగా ఉందని తెలిపారు. ఈ ఆవిష్కరణతో అండమాన్ బేసిన్‌లో హైడ్రోకార్బన్‌లు ఉన్నాయని ఎప్పటి నుంచో మనం నమ్ముతోంది నిజమైందని హర్దీప్ సింగ్ పూరీ స్పష్టం చేశారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.అయితే ఈ నేషనల్ డీప్‌వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ లక్ష్యాలను చేరుకోవడంలో తాజా ఆవిష్కరణ ఒక ప్రధాన ముందడుగుగా మారనుందని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మిషన్‌ను సముద్ర మంథన్ అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ఇంధన రంగంలో దేశాన్ని ఆత్మనిర్భర్ చేసేందుకు ఉద్దేశించబడిందని పేర్కొన్నారు.ఇక ఈ సరికొత్త సహజ వాయువు నిల్వలను కనుగొని.. హైడ్రోకార్బన్ నిల్వలను పూర్తిగా వినియోగించుకోవడానికి దేశీయ, ప్రపంచ స్థాయి నిపుణులతో సమన్వయం చేసుకుంటున్నట్లు హర్దీపీ సింగ్ పూరీ వెల్లడించారు. రాబోయే కొన్ని నెలల్లో మరిన్ని డీప్‌వాటర్ అన్వేషణ బావుల తవ్వకాలకు ప్రణాళికలు రచించినట్లు చెప్పారు. భారతదేశ అమృత కాలం ప్రయాణంలో ఈ సహజ వాయువు ఆవిష్కరణ ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని కేంద్రమంత్రి నొక్కి చెప్పారు.

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్–1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సింది పోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు.రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.




# సత్యమెప్పుడూ కఠినమే!

తిరుమల, : సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది.వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే– వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా– చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

# సినిమా..

# ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షో



తమిళ చిత్రం 'విరాటు'తో 2014లో సినీ రంగ ప్రవేశం చేసిన ప్రగ్యా జైస్వాల్ తెలుగు లో కూడా అదే టైమ్ లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు లో మొదటి సినిమా మిర్చి లాంటి కుర్రాడు సినిమా నిరాశ పరిచింది. మొదటి సినిమా నిరాశ పరచినా కూడా 'కంచె' సినిమాలో నటించే అవకాశం ప్రగ్యాకు వచ్చింది. క్రిష్ దర్శకత్వంలో కంచె సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్ కి జోడీగా ప్రగ్యా జైస్వాల్ నటించింది. ఆ సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్ లో ఫేమస్ అయ్యింది. కంచె సినిమా మంచివిజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ఆసినిమాలో ప్రగ్యా అందానికి, నటనకు మంచి మార్కులు పడ్డాయి. కంచె సినిమా తర్వాత టాలీవుడ్‌లో ప్రగ్యావరుసగా ఆఫర్లు దక్కించుకునే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ ఆమె ఎత్తు టాలీవుడ్‌లో ఉన్న చాలా మంది యంగ్‌హీరోల కంటే కాస్త ఎక్కువగానే ఉంది. దాంతో ప్రగ్యాతో నటించేందుకు చాలా మంది ఆసక్తి చూపించలేదు. కంచె తర్వాత ఆమె చేసిన సినిమాలు కొన్ని పర్వాలేదు అనిపించుకోగా, ఎక్కువ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. అయినా కూడా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. బాలయ్యకు జోడీగా నటించిన అఖండ సినిమా భారీవిజయాన్ని సొంతం చేసుకుంది. అయినా కూడా ఆశించిన స్థాయి లో ఈమెకు ఆఫర్లు రాలేదు. సినిమాల్లో ఆఫర్లతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈమె అందమైన ఫోటోలనుషేర్ చేస్తూ ఉంటుంది. అన్ని భాషల నెటిజన్స్ ప్రగ్యా జైస్వాల్ యొక్క అందమైన ఫోటోలకు ఫిదా అవుతూ ఉంటారు. నెట్టింట ఆమె షేర్ చేసే ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా మరోసారి ప్రగ్యా జైస్వాల్ అందమైన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈసారిలేత గోధుమ రంగులో ప్రగ్యా సర్‌ప్రైజింగ్ అందాల షోకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉన్నా కూడా పాపం ప్రగ్యా జైస్వాల్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. అఖండ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ అమ్మడు బాలకృష్ణతో మరోసారి నటిస్తోంది. బాలకృష్ణ, బాబీ కాంబోలో రూపొందుతున్న సినిమాలో ఒక హీరోయిన్ గా ప్రగ్యా కనిపించబోతుందనే వార్తలు చాలా రోజులుగా వస్తున్నాయి. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన రాలేదు. సినిమా టైటిల్ ను ప్రకటించిన సమయంలో ప్రగ్యా పాత్ర గురించి మేకర్స్ ఒక క్లారిటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. బాలయ్య109వ సినిమాను ఇదే ఏడాదిడిసెంబర్ లో విడుదలచేయాలని భావిస్తున్నారు. బాలయ్య సినిమా వచ్చిన తర్వాత అయినా ప్రగ్యాకు మళ్లీ వరుస ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

# ట్రెడిషనల్ వేర్‌లో 'అందాల రాక్షసి'



సొట్టబుగ్గల చిన్నదిలావణ్య త్రిపారి గురించి స్పెషల్‌గా చెప్పనక్కర్లేదు. 'అందాల రాక్షసి' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో పీకల్లోతు ప్రేమలోపడ్డది. అలా కొన్నాళ్లు సీక్రెట్‌గా లవ్ చేసుకున్న ఈ జంట గతేడాది పెళ్లి కూడా చేసుకున్నారు. ప్రస్తుతం లావణ్య 'సతీ లీలావతి' అనే మూవీలో నటిస్తోంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1 చిత్రంగా ఈ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తుండగా.. నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియా లో యాక్టీవ్‌గా ఉంటూ తన భర్తతో వేకేషన్స్‌కి వెళ్లి ఎంజాయ్ చేసిన ఫొటోలతో పాటు తన సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. నిన్న ఉగాది స్పెషల్‌గా ఈ బ్యూటీ అచ్చతెలుగు ఆడపిల్లలా చీర కట్టుకుని, నగలు పెట్టుకుని, నుదుటున పెట్టు పెట్టుకుని దర్శనమిచ్చింది.ఇక ఆ ఫొటోలకు ఎల్లో కలర్ హార్ట్ సింబల్ జోడించింది. దీంతో ఈ పిక్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఇప్పుడు అచ్చతెలుగింటి కోడలిలా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ భామ పోస్ట్ పై మీరు ఓ లుక్ వేసేయండి. కాగా మెగా ఫ్యామిలీ తెలుగు వారు అన్న సంగతి తెలిసిందే.

# భాగ్యశ్రీ జోరు

నక్కతోక తొక్కి టాలీవుడ్‌లోకి అడుగుపెట్టినట్టుంది పూణే భామ భాగ్యశ్రీబోర్సే. తెలుగులో ఈ ముద్దుగుమ్మ నటించిన ఒక్క సినిమా కూడా ఇంతవరకూ విడుదల కాలేదు. కానీ అవకాశాలు మాత్రం వరుస పెట్టాయి. దానికి కారణం కేవలం భాగ్యశ్రీ అంద మే. లుక్ పరంగా తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉండటం కూడా ఓ కారణం కావొచ్చు. రవితేజ 'మిస్టర్ బచ్చన్'లో భాగ్యశ్రీ కథానా యికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల కాకు ండానే మరో మూడు తెలుగు సినిమాలకు సంతకం చేసేసింది ఈ అందాలభామ. అందులో విజయ్ దేవరకొండ కథానాయకు డిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న సినిమా ఒకటి. ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఇప్పటికే భాగ్యశ్రీ పాల్గొన్నట్టు తెలు స్తున్నది. ఇక రెండో సినిమా నానిది. ఆయన హీరోగా సు జిత్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనుంది. అందులో కూడా భా గ్యశ్రీ బోర్సేనే కథానాయిక. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లన ుంది. అలాగే.. 'లక్కీభాస్కర్' తర్వాత దుల్కర్ సల్మాన్ మళ్లీ తెలుగు లోనే ఓ సినిమా చేయనున్నారట. రవి అనే కొత్త దర్శకుడు తెరకెక్కించనున్న ఈ సినిమాలో కూడా భాగ్యశ్రీబోర్సేనే కథానా యికగా కన్ఫర్మ్ అయ్యిందట.



# ఒక్క పోస్టర్ తో ఎక్కడికో తీసుకెళ్లిన 'పెద్ది'




గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా రూపొందుతోన్న భారీ బడ్జెట్ మూవీ 'పెద్ది'. ఉప్పెన చిత్రంతో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకున్న దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో 'పెద్ది' వంటి భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీని ఎ వరూ ఊహించని రీతిలో అన్‌కాంప్రమైజ్డ్‌గా వృద్ధి సినమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని, అంచనాలను మరో మెట్టుకు తీసుకెళ్లేలా పెద్ది సినిమా నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ అనౌన్స్‌మె ంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో క్రీడా మైదానంలోకి డైనమిక్‌గా దూకుతోన్న రామ్ చరణ్‌ను చూడొచ్చు. ఈ పోస్టర్‌తో గ్లింప్స్ ఎలాఉండబోతుందోనని అందరిలో ఆసక్తి మరింత పెరిగింది. 'పెద్ది' చిత్రంలో రామ్‌చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరో యిన్‌గా నటిస్తుంది. కన్నడ సూపర్‌స్టార్ కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్, వెర్సటైల్ యాక్టర్ జగపతిబాబు, బాలీవుడ్ విలక్షణ నటుడు దివ్యేందుశర్మ కీలక పాత్రలోనటిస్తున్నారు. అలాగేఈ చిత్రాని కి ఆస్కార్ అవార్డు గ్రహీత స్వరకర్త ఎఆర్ రెహమాన్ స్వరాలు సమ కూరుస్తున్నారు. ఆర్. రత్నవేలు ఐఎస్‌సి అద్భుతమైన విజువల్స్ ను అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను అందిస్తామని మేకర్స్ పేర్కొన్నారు.

## కుర్ర హృదయాలు

# దోచుకుంటున్న జాన్వీ

సినిమాల సంగతి ఎలా ఉన్నా కూడా తన అందచందాలతో కుర్ర హృదయాలు దోచుకుంది జాన్వీ కపూర్. శ్రీదేవి తనయగా ఇండస్ట్రీకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ ఆనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ఇప్పుడు జాన్వీ కపూర్ పేరు చెబితే టాలీవుడ్, బాలీవుడ్‌లోను కుర్రాళ్లకి కంటిపై కునుకు ఉండదు. అంతలా తన అందాలతో మంత్ర ముగ్ధులని చేసింది. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వక ముందు నుంచే ఈ అమ్మడు క్రేజ్ దక్కించుకుంది. జాన్వీని స్టార్ హీరోయిన్‌గా చూడాలని శ్రీదేవి ఎన్నో కలలు కంది. కాని ఆ కోరిక తీరకుండానే కన్నుమూసింది. జాన్వీ కపూర్ హిందీలో 2018లో వచ్చిన 'ధడక్' సినిమా ద్వారా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించినప్పటికీ ఏ చిత్రం కూడా పెద్ద హిట్ కాలేదు. అయినప్పటికీ ఆమె క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. టాలీవుడ్‌కి దేవర సినిమాతో ఎంట్రీ ఇచ్చింది జాన్వీ. ఈ సినిమా హిట్ కావడంతో టాలీవుడ్‌లో క్రేజ్ పీక్స్‌కి వెళ్లింది. ఇప్పుడు రామ్ చరణ్- బుచ్చిబాబు సినిమాలో కథానాయికగా నటిస్తుంది. అయితే తన అందాలతో అందరిని అట్రాక్ట్ చేయడంలో జాన్వీ కపూర్ ముందు ఉంటుంది. తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్ 2025 లో జాన్వీ అందరి కళ్లు తనపైన ఉండేలా చూసుకుంది.

అద్భుతమైన కాస్ట్యూమ్స్ లో జాన్వీ షో స్టాపర్ గా నిలిచింది. ర్యాంప్ పై అదిరిపోయే క్యాట్ వాక్ తో దూసుకొచ్చిన జాన్వీ వెంటపడి మరీ ఫోటోగ్రాఫర్లు పిచ్చెక్కి ఫోటోలు తీసారు.ప్రొఫెషనల్ మోడల్స్ కు తీసిపోని రీతిలో ర్యాంప్ వాక్ చేసిన జాన్వీ ట్రెండీ అవుట్ ఫిట్‌లో జిగేల్ అనిపించింది. ర్యాంప్‌పై జాన్వీ సోయగాలు నెట్టింట కుర్రకారును గిలిగిం తలు పెడుతున్నాయి. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే జాన్వీ కపూర్.. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ ఫోటోలను అభిమానుల కోసం షేర్ చేస్తూ అందరి దృష్టి తనపై ఉండేలా చూసుకుంటుంది.



# ఎంఎస్‌ఆర్ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.1 సినిమా ప్రారంభం

ప్రముఖ దర్శకుడు మల్లిడి వశిష్ట సోదరుడు మల్లిడి కఅష్ణ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. ఎంఎస్‌ఆర్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్. 1గా కుశాల్ రాజును హీరోగా పరిచయం చేస్తూ స్కైఫై డ్రామాను తెరకెక్కించబోతున్నారు. డా. లతా రాజు నిర్మిస్తున్న ఈ చిత్రం అన్నపూర్ణ స్టూడియోలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో స్టార్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, మల్లిడి వశిష్ట, ఎస్వీ కఅష్ణారెడ్డితో పాటు నిర్మాతలు అచ్చిరెడ్డి, బెల్లంకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి స్క్రిప్ట్‌ను అందజేయగా, వీవీ వినాయక్ ఫస్ట్ షాట్‌కు క్లాప్ కొట్టారు. మల్లిడి వశిష్ట ఫస్ట్ షాట్ డైరెక్టర్ చేశారు. ఎన్నో హిట్ చిత్రాలకు సంగీతం అందించిన శ్రీచరణ్ పాకాల ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. పూజా కార్యక్రమంలో దర్శకుడు మల్లిడి కఅష్ణ మాట్లాడుతూ.." 2012లో నాజర్నీ మొదలైంది. ఎన్నోమలుపులు తిరిగి మీ ముందుకు డైరెక్టర్‌గా వచ్చాను. లత గారికి నేను ఫస్ట్ థ్యాంక్స్ చెప్పాలి. అలాంటి మంచి నిర్మాత దొరకాలంటే అదృష్టం ఉండాలి. ఇదొక స్కైఫై డ్రామా మూవీ. ఓటీటీల యుగంలో ఇలాంటి కథను ఎంచుకోవాలంటే ధైర్యం ఉండాలి. రాబోయే ఈవెంట్స్‌లో మరిన్ని వివరాలు వెల్లడిస్తా." అని చెప్పారు.సీనియర్ నటుడు పఅథ్వీరాజ్ మాట్లాడుతూ.."పెళ్లి సినిమా తర్వాత నేను చేసిన కొన్ని సినిమాలకు ఇలాంటి భారీ ఓపెనింగ్స్ జరిగాయి.

మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో గ్రాండ్ ఓపెనింగ్ జరగడం సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసమే నా హెయిర్ స్టైల్ మార్చాను. ఇందులో నాది పాజిటివ్ క్యారెక్టర్. డైరెక్టర్ వచ్చి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. యానిమల్ మూవీ తర్వాత నా సెకెండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ అయింది. ప్రస్తుతం నేను 19 సినిమాలు చేస్తున్నా. అందులో ఇది ఒక బెస్ట్ ప్రాజెక్ట్ అని చెప్పొచ్చు.

డైరెక్టర్ కఅష్ణ వెరీ టాలెంటెడ్ పర్సన్. మొన్న జరిగిన ఫొటో షూట్‌తో నాకు ఆ విషయం అర్థమైంది. ఈ సినిమా చాలా పెద్ద హిట్ అవుతుంది." అని చెప్పారు.హీరో కుశాల్ రాజు మాట్లాడుతూ.."నా దర్శకుడు కృష్ణకు నేను థ్యాంక్స్ చెప్పాలి. నన్ను హీరోగా పరిచయం చేయడం కోసం మా అమ్మ లతగారు చాలా కేర్ తీసుకున్నారు. వీవీ వినాయక్ గారికి, బెల్లంకొండ శ్రీనివాస్ గారికి, మా టీమ్ మొత్తానికి బిగ్ థ్యాంక్స్." అని అన్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215